# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


# బీఆర్‌ఎస్‌తోనే సమస్యల పరిష్కారం

**- కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ అభివృద్ధి : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి**



కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్‌ఎస్ పార్టీలో మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో చేరుతున్న దృశ్యం

**వనపర్తి టౌన్ ,జూలై29,(ప్రభాతవార్త):** బీఆర్‌ఎస్ పార్టీతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని, సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో మంత్రి నిరంజన్‌రెడ్డిని గట్లఖానాపూర్, నాగులకుంట తండా, గొర్మిలకుంట తండా వాసులు కాంగ్రెస్ పార్టీ నుండి పలువురు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి బీఆర్‌ఎస్ పార్టీ జెండా కప్పి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ...విద్య, వైద్యం,వ్యవసాయం, ఉపాధి, విద్యుత్, రవాణా వ్యవస్థల తీరు సంపూర్ణంగా మారిపోయాయని మంత్రి పేర్కొన్నారు. పల్లె ప్రగతితో గ్రామాల రూపు రేఖలు మారిపోయాయని అన్నారు. సాగునీటి రాకతో సాగు పెరిగి గ్రామాల నుండి వలసలు ఆగిపోయాయని అన్నారు.రైతులు, రైతు కూలీలకు చేతినిండా పని దొరుకుతుందని తెలిపారు. వలసెల్లిన దుస్థితి నుండి మన గ్రామాలకే వలసలు వస్తున్నారని, ప్రతి చేనుకు నీరు ప్రతి చేతికి పని లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారన్నారు. దేశంలో తలసరి ఆదాయంలో తెలంగాణ ముందున్నదని అన్నారు. గట్లఖానాపూర్, నాగులకుంట తండా, గొర్మిల కుంట తండాకు బీటీ రహదారి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో గట్లఖానాపూర్ సర్పంచ్ హన్మంత్, వార్డు సభ్యులు పాత్లావత్ కృష్ణ, మన్యం, పాత్లావత్ తిరుపతి, అంగోత్ మన్యం, అంగోత్ శ్రీను, గోపాల్, రవి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**▸▸ నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**▸▸ రాజీవ్ భీమా లిఫ్ట్‌ను, పస్పుల దగ్గర కృష్ణానది నీటి ప్రవాహాన్ని పరిశీలించిన కలెక్టర్**



కృష్ణానది నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, జులై 29 ప్రభాతవార్త:** భారీ వర్షాల నేపథ్యంలో కృష్ణానది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శనివారం మక్తల్ రాజీవ్ భీమా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం లిఫ్ట్ 1 స్టేజీ 2లను తనిఖీ చేశారు. రిజర్వాయర్ కెపాసిటి గురించి అడిగి తెలుసుకున్నారు. లిఫ్ట్ ద్వారా ఎన్ని రోజులు నీటిని బయటకు పంపారని అడగగా 22 రోజులపాటు నీరు లిఫ్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు. అలాగే చిన్న గోప్లాపూర్‌లో పంప్ హౌస్ తనిఖీ చేసి నీటినిల్వ పరిస్థితులను తెలుసుకున్నారు. చిన్న గోప్లాపూర్ పంప్ హౌస్ కెపాసిటి ఎంత అని అడిగి తెలుసుకున్నారు. 105 ట్యాంకులు ఉన్నాయని నీటి పారుదల అధికారి తెలిపారు. అలాగే పసుపుల ఘాట్‌ను తనిఖీ చేశారు. వరద సమయంలో ప్రజలను అప్ర మత్తం చేసేలా అధికారులు 24 గంటలపాటు అధికారులు సిద్ధంగా ఉండాలని ఆస్తి,ప్రాణనష్టం వాటిల్లకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారి డిప్యూటి ఈఈ వెంకటరమణ, తహసిల్దార్ తిరుతపయ్య, ఎంపిడిఓ, అధికారులు పాల్గొన్నారు.

# పేదలకు వరప్రధాయిని సీఎం రిలీఫ్ ఫండ్

**◆ ఎంపీ పోతుగంటి రాములు**



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న ఎంపీ రాములు

**అచ్చంపేట, జులై 29 ప్రభాతవార్త:** పేదలకు వరప్రధాయిని సీఎం రిలీఫ్ ఫండ్ అని ఎంపీ పోతుగంటి రాములు పేర్కొన్నారు. పేద ప్రజలు కార్పొరేట్ స్థాయి వైద్యం పొందడానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో భరోసానిస్తుందని ఆయన తెలిపారు. అచ్చంపేట మున్సిపాలిటికి చెందిన మొహమ్మద్ మన్సూర్‌కు రూ.20వేలు, అచ్చంపేట మండలం జోగ్యతాండకు చెందిన నేనావత్ అలియాకు రూ.30వేలు, సిద్దాపూర్ గ్రామానికి చెందిన కె.మిరికి రూ.46వేలు, దేవులతాండ మన్నెవారిపల్లి గ్రామానికి చెందిన ఎస్.తులసీరాంకు రూ.44వేలు, హజీపూర్ గ్రామానికి చెందిన అంతమ్మకు రూ.44వేలు,వంగూరు మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన శాంతమ్మకు రూ.19వేలు, ఎన్.చంద్రయ్యకు రూ.9వేలు,బల్మూర్ మండలం తుమ్మన్‌పేట గ్రామానికి చెందిన తిరుపతిరావుకు రూ.60వేల చొప్పున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు హైదరాబాద్‌లోని తన నివాసంలోఎంపీ రాములు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు.కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు తదితరులు ఉన్నారు.

## బాధితుడికి రూ.1లక్ష ఎల్ఓసీ అందజేత



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 29 ప్రభాతవార్త:** తిమ్మాజిపేట మండలంలోని గొరిట గ్రామానికి చెందిన సి.బుడ్డయ్య నరాల సంబంధిత సమస్యతో బాధపడుతున్నాడు. మెరుగైన వైద్య చికిత్స కోసం ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిని బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు విషయాన్ని తీసుకెళ్లడంతో స్పందించిన ఎమ్మెల్యే బుడ్డయ్యకు రూ.1లక్ష ఎల్ఓసీని మంజూరు చేశారు. శనివారం బాధితుడికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.1లక్ష ఎల్ఓసీ చెక్కును ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అందించారు.

## ఎమ్మెల్యే ఆల ఔదార్యం...!!

**కాంగ్రెస్ నాయకునికి ఆర్థిక సహాయం**



కాంగ్రెస్ నేత రఫీక్‌కు సీఎం రిలీఫ్ పండ్ ఎల్ఓసి కాపీని అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల

**భూత్పూర్,జులై 29 ప్రభాతవార్త:** ఆపన్నహస్తంతో అడిగిందే తడవుగా ఒక్కక్షణం కూడా ఆలోచించకుండా తన పార్టీకి చెందినవాడు కాకపోయినప్పటికి మానవతా దృక్పథంతో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి రూ. 2.50 లక్షల సీఎం సహాయనిధి కింద తక్షణం మంజూరు చేయించి నిమ్స్‌లో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ నాయకుడి భార్యకు అందించి ఎమ్మెల్యే ఆల తన ఔదార్యాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే నియోజకవర్గంలోని సిసికుంట మండలానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత రఫీక్ తన భార్య జహీదాబేగం గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతుంది. ఈ క్రమంలో తన భార్య నిమ్స్‌లో గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతోందని, పరిస్థితి బాగోలేదని ఎమ్మెల్యేలతోమొరపెట్టుకోగా స్పందించిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి వెంటనే సీఎం కెసిఆర్ మాట్లాడి అభ్యర్థించి రూ. 2.50 లక్షల ఎల్ఓసి కాపీని బాధితురాలి భర్త సిసికుంట కాంగ్రెస్ సీనియర్ నేతరఫీక్‌కు శనివారం అందజేశారు.ఎమ్మెల్యే ఆల ఔదార్యాన్ని పలువురు ప్రశంసించారు.

## మణిపూర్‌లో శాంతిభద్రలు కట్టుదిట్టం చేయాలి

**- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యపు రాధాకృష్ణ**

**వనపర్తి టౌన్,జూలై29,(ప్రభాతవార్త):** మణిపూర్‌లో శాంతిభద్రలను కట్టుదిట్టం చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యపు రాధాకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మణిపూర్ రాష్ట్రంలో గత మూడు నెలలుగా జరుగుతున్న సంఘటనలపై ప్రధానమంత్రి, కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దాలని కోరారు. మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రిని పదవి నుండి తప్పించి రాష్ట్రపతి పాలన విధించాలన్నారు.దాడులకు హత్యాకాండకుపాలనపడిన గిరిజన మహిళలపై అత్యాచారం చేసినదుండగులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు గట్టన్న, బీసన్న,శివ, రంజిత్, శరత్,మధు, రాజేష్, ఐద్వాజిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి, సహాయ కార్యదర్శిసాయిలీల,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్ పాల్గొన్నారు.

## ఘనంగా పండగ సాయన్న జయంతి



**నారాయణపేట ప్రతినిధి, జులై 29 ప్రభాతవార్త:** తెలంగాణ రాబిన్‌హుడ్ పండగ సాయన్న జయంతి వేడుకలను నారాయణపేట జిల్లా కేంద్రంలో ముదిరాజ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున స్థానిక సత్యనారాయణ చౌరస్తాలో ఘనంగా వారి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు ముదిరాజ్ బంధువులు మాట్లాడుతూ తెలంగాణ రాబిన్‌హుడ్ పండగ సాయన్న చరిత్ర పాఠ్యాశాలలో చేర్చాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో కూడా పండగ సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని త్వరలోనే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున విగ్రహ ప్రతిష్టకు ఏర్పాట్లు చేస్తున్నట్లు స్థలాన్ని కూడా పరిశీలించడం జరుగుతుందని అన్నారు. ముదిరాజ్ భవనం నిర్మాణం కొరకు స్థానిక ఎమ్మెల్యేలతో చర్చించి స్థలాన్ని కూడా ఏర్పాటు చేయడం కొరకు ప్రయత్నిస్తున్నామని దీనికి స్థానిక ఎమ్మెల్యే కూడా సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు సరాఫ్ నాగరాజ్ ముదిరాజ్, రాములు ముదిరాజ్, కాకర్ల భీమన్న ముదిరాజ్‌తో పాటు ముదిరాజ్ జర్నలిస్టు సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు యువత, అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బొట్టుపెట్టి హారతి పట్టి

**◆ 22వ వార్డులో అడుగడుగునా జన నీరాజనం**

**◆ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు ఘన స్వాగతం పలికిన మహిళలు, కాలనీ వాసులు**

**◆ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సాగిన పర్యటన**

**◆ రూ. 2.25 కోట్లతో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన**



మంత్రికి బొట్టుపెట్టి హారతి పడుతున్న మహిళలు

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 29 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ సుదీర్ఘ పాదయాత్ర నిర్వహించారు. ఉదయం ప్రారంభమైన పర్యటన సాయంత్రం 5.40 గం.ల వరకు కొనసాగింది. వార్డులోని ప్రతి గల్లీలో తిరుగుతూ ప్రతి ఒక్కరి సమస్యను శ్రద్ధగా వింటూ, సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకున్నారు. భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లను, లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. వార్డులోని ప్రతి గల్లీలో మంత్రికి జనహారతి పట్టారు. అడుగడుగునా మహిళలు బొట్టుపెట్టి,హారతి పట్టి ఘన స్వాగతం పలికారు. 22వవార్డు క్షేత్రస్థాయి పర్యటనలోభాగంగా స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ రష్మిత ప్రశాంత్‌కుమార్, మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, కమిషనర్ ప్రదీప్‌కుమార్‌లతో కలిసి సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం కోసం 2 కోట్ల 25 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేశారు. స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ రష్మిత ప్రశాంత్‌కుమార్, మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్‌లతో పాటు స్థానిక బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల పెద్దలతో కలిసి భగీరథ కాలనీ, బికె రెడ్డి కాలనీ, పసుల కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ రోడ్డు, శేషాద్రినగర్, మైత్రినగర్, కృష్ణానగర్, మధురనగర్ తదితర కాలనీలలో సుదీర్ఘ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ మహబూబ్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో నిర్వహించిన వివిధ కాలనీల నుండి నిర్వహించిన పాదయాత్రలో ఎదురైన ప్రతి ఒక్కరిని, కాలనీ వాసులను మహిళలను కలుసుకుంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ తన పర్యటనను కొనసాగించారు. వివిధ కాలనీలలో మహిళలు స్వచ్ఛందంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు ఎదురు వచ్చి ఆప్యాయంగాస్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహబూబ్‌నగర్ పట్టణంలో ప్రణాళికా బద్దంగా చేపట్టిన పనుల వల్ల భారీ వర్షాలు కురిసినా లోతట్టు ప్రాంతాలలో వరద నీటి వల్ల ఇబ్బందులు తలెత్తలేదన్నారు. మహబూబ్‌నగర్ పట్టణాన్ని హైదరాబాద్‌కు సమాంతరంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. మహబూబ్‌నగర్ పట్టణ అభివృద్ధికి 140 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. అందులో భాగంగా 22వ వార్డులో రెండు కోట్ల 25 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం కోసం శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా భగీరథ కాలనీలో పార్కు ఏర్పాటుతో పాటు, ఇతర ప్రతిపాదనలకు మరో 20 లక్షల అదనపు నిధులను ఈ పర్యటనలో కేటాయించారు.ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహబూబ్‌నగర్ పట్టణ పరిధిలో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులను చేపట్టడం వల్ల ఇటీవల కురిసిన భారీవర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలైన భగీరథ కాలనీ, రామయ్యబౌళి, బికెరెడ్డి కాలనీ లాంటి లోతట్టు ప్రాంతాలలో ఈ భారీ వర్షాల వల్ల వరద వల్ల పెద్దగా ఇబ్బందులు పడలేదన్నారు. ప్రణాళిక బద్ధంగా చేపట్టిన పనుల వల్ల మహబూబ్‌నగర్ మున్సిపల్ పరిధిలో శాశ్వత నిర్మాణ పనులు, వరద కాలువల డైవర్టు,డ్రైనేజీల మరమ్మతులు,నిర్మాణం వల్ల హైదరాబాద్‌కు సమాంతరంగా మహబూబ్‌నగర్ పట్టణాన్ని తీర్చిదిద్దుతున్నామన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలో విద్య, వైద్య, పర్యాటకంగా, పట్టణ సుందరీకరణ (టౌన్ బ్యూటిఫికేషన్)లో భాగంగా ఎంతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. పట్టణంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా 1000 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. ఆసుపత్రి ప్రారంభం అయితే ప్రజలకు మేలైన వైద్యాన్ని అందించందుకు దోహదపడుతుందన్నారు.

# బాధితుల గోడు పట్టని ప్రభుత్వం

**కూలిన ఇళ్లను పరిశీలించి బాధితులకు భరోసా ఇచ్చిన డిసిసి జిల్లా అధ్యక్షులు జి. మధుసూదన్‌రెడ్డి**



టార్పాలిన్ కవర్లు అందజేస్తున్న జిఎంఆర్

**చిన్నచింతకుంట,జులై 29 ప్రభాతవార్త:** గత పది రోజులుగా కురిసిన ముసురు వర్షాలకు కూలిన ఇండ్ల బాధితులను కెసిఆర్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి. మధుసూదన్‌రెడ్డి విమర్శించారు. శనివారం మండలంలోని ఎదులాపూర్, చిన్నచింతకుంట, అమ్మాపూర్ గ్రామాల్లోని ఇండ్లు కూలిపోయిన బాధితులను కలిసి వారికి భరోసా కల్పించారు. ముసురు వర్షాలకు కూలిన ఇళ్లను చూసి చలించిపోయి తక్షణ సాయంగా 10 మందికి ఆర్థిక సహాయం, 20 ఇండ్లకు తాత్కాలికంగా వర్షపునీరు రాకుండా టార్పాలియన్ కవర్లు అందజేశారు. ఇల్లు కోల్పోయిన వారికి అధైర్యపడవద్దని అభయమిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 5 లక్షల రూపాయలు ఇచ్చి ఇల్లు నిర్మించే బాధ్యత తీసుకుంటామని వారికి భరోసా కల్పించారు. మాకు ఇల్లు లేవని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని ఓటేయించుకున్న ఎమ్మెల్యే ఆల భారీ వర్షాలకు తమ ఇండ్లు నేల కూలిన కనీసం పలకరించిన పాపాన పోలేదని బాధితులు జిఎంఆర్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల సమస్యలు విని చలించిపోయిన జిఎంఆర్‌ఇండ్లు కూలిపోయాయని అధైర్యపడవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది. వచ్చిన వెంటనే ఇల్లు కట్టించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని బాధితులకు భరోసా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మన బతుకులు మారతాయన్న ఆశతో ప్రజలు గత తొమ్మిదేళ్ల కాలం నుండి ఎదురుచూస్తున్న బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలకు అరచేతుల్లో వైకుంఠం చూపించి దారుణంగా వంచించిందని విమర్శించారు. ముఖ్యంగా డబుల్ బెడ్‌రూం ఇండ్ల ఆశచూపి, పేద ప్రజలతో ఓట్లు వేయించుకున్న బిఆర్‌ఎస్ ప్రభుత్వం, ముఖ్యంగా ఎమ్మెల్యే ఆల మండలలో కేవలం కురుమూర్తి గ్రామంలో డబుల్ బెడ్‌రూంలు ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. కురుమూర్తి గ్రామంలో ఇచ్చిన డబుల్ బెడ్‌రూం ఇండ్లలో కూడా పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరిగాయని, ఒక్కో ఇంటికి రెండు లక్షల చొప్పున ఎమ్మెల్యే ముడుపులు తీసుకున్నారని జిఎంఆర్ ఆరోపించారు. బిఆర్‌ఎస్ రాక్షస పాలనకు ప్రజలు ముగింపు పలకబోతున్నారని కొత్త సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతుందని పేదల ఇండ్ల నిర్మాణానికి కృషి చేస్తామని జోస్యం చెప్పారు. కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షులు వెంకటేష్, మాజీ ఎంపిటిసి ఉషన్నగౌడ్,నెల్లికొండి సర్పంచ్ వెంకటేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఉంద్యాల వెంకటేష్, నాయకులు వెంకటేష్ ముదిరాజ్, మధుసూదన్‌రెడ్డి, ఆత్మలింగం, ఎల్ఐసి శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మణ్, శ్రీనివాస్‌గౌడ్, మహాలక్ష్మి, కురువ శంకరయ్య, ప్రతాప్, శ్రవణ్, హబీబ్, సాంసన్, చిరంజీవి, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి,జులై29 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అందజేశారు. సుదర్శన్‌రెడ్డికి చికిత్స నిమి త్తం రూ. 60 వేలు, నాగమ్మ రూ. 32 వేలు, వీరేశం 27,500లు, మహేశ్వరమ్మ రూ. 18,500ల చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగకరమైందని పేద ప్రజల వైద్యం కోసం ఖర్చుపెట్టిన డబ్బులను సీఎం సహాయనిధి ద్వారా 50 శాతం డబ్బుల రూపంలో లబ్దిదారులకు అందజేయడం జరుగు తుందన్నారు.కార్యక్రమంలో ఉమ్మడిజిల్లా డైరెక్టర్‌సుభాన్, ఎంపిపిలు ప్రతాప్‌గౌడ్,రాజారెడ్డి,జడ్పీటిసి రాజశేఖర్,జిల్లాసర్పంచ్‌లసంఘం అధ్యక్షుడు మాజిద్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, సర్పంచ్‌బాలకృష్ణ, బిఆర్‌ఎస్‌పార్టీ నాయకులు రమేష్‌నాయుడు, శాంతన్న, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు వేణు తదితరులు పాల్గొన్నారు.

# ర్యాలీతో బీఆర్‌ఎస్‌కు కనువిప్ప కలగాలి

**- రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎన్‌పీ వెంకటేశ్**



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై29, ప్రభాతవార్త:** అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు తక్షణమే ఇవ్వాలనే నినాదంతో ఈనెల31న చేపట్టే నిరసన ర్యాలీతో బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎన్‌పీ వెంకటేశ్ అన్నారు. శని వారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి అధ్యక్షతన పాలమూరు పట్టణ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిలు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజారెడ్డి, ఎన్‌పీ వెంకటేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వాలని చేపట్టే నిరసన ర్యాలీకి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డితోపాటు జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్,ఎంపీ అరవింద్ హాజరుకానున్నట్లు తెలిపారు. పట్టణంలోని 49 వార్డుల నుంచి అధిక సంఖ్యలో డబుల్ బెడ్రూం ఇండ్లకు అర్హులైన వారందరినీ ర్యాలీలో పాల్గొనే విధంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. బీఆర్‌ఎస్ ఓటు బ్యాంక్ రాజకీయం చేస్తుంది తప్పా పేదలసంక్షేమానికి కృషి చేయడం లేదని వాపోయారు. కొత్త కొత్త పథకాలు తీసుకొచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని అటకెక్కిస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో జిల్లా ఉపాధ్య క్షుడు కృష్ణవర్ధన్‌రెడ్డి, క్రిస్టియన్‌నాయక్, అచ్చుగట్ల అంజయ్య, చిన్న వీరయ్య, నారాయణ యాదవ్,ప్రవీన్‌యాదవ్, నాగరాజు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా యువతకు న్యాయం చేయండి

**- టీపీసీసీ స్పోక్స్‌మెన్ గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి**



లేఖను విడుదల చేస్తున్న హర్షవర్ధన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూలై29, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా మంత్రు లారా, ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలారా జిల్లా యువతకు న్యాయం చేయాలంటూ టీపీసీసీ అఫిషీయల్ స్పోక్స్ మెన్ గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన శనివారం బహిరంగలేఖ విడుదల చేశారు. 2022ఏప్రిల్‌లో రాష్ట్ర స్థాయిలో టీఎస్ఎస్‌పీ నియామ కాలకు నోటిఫికేషన్ వచ్చిందని, కాగా 2016,2018లో జరిగిన నియామకాలు అలాగే ఉన్నాయన్నారు. కానీ ప్రస్తుతం 2486 పోస్టులు ఉండగా ఇవన్నీ రాష్ట్ర స్థాయి పోస్టులే కానీ ప్రభుత్వం దీన్ని జీవో 46 తెచ్చి జిల్లా స్థాయిలో పోస్టులుగా పాటిస్తున్నదన్నారు. సైబరాబాద్, హైదరాబాద్, రాచకొండ కమిషనరేట్లకు 53శాతం అనగా 1318పోస్టులు మహబూబ్‌నగర్ 5 అనగా(118)శాతం,నాగర్‌కర్నూల్ 5శాతం(118), వనపర్తి3(71), గద్వాల 3(71), నారాయణపేట3(71)శాతం పోస్టులు మాత్రమే వస్తున్నాయని,ఉమ్మడి మహబూబ్‌నగర్ మొత్తానికి 449 పోస్టులు మాత్రమే మళ్లీ అందులో 5శాతం నాన్‌లోక్ ఓపెన్ టు ఆల్ (22)పోస్టులు పోను,కేవలం 427 పోస్టులు మిగులుతాయన్నారు. అంటే 2486 పోస్టులకు పోటీ పడి ప్రిలిమ్స్,మెయిన్స్,8రకాల ఫిజికల్ ఈవెంట్స్అర్హత సాధించి 130-140 మార్కులు సాధించిన మన పిల్లలకు ఉద్యోగాలు రావని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం 60-70 మార్కులు సాధించిన సైబరాబాద్, హైదరాబాద్,రాచకొండ పరిధి పిల్లలకు ఉద్యోగాలు వస్తాయన్నారు. దీనివల్ల మనఉమ్మడి జిల్లా యువత అన్యాయానికి గురవుతున్నారని చెప్పారు. కావునా జీవో 46 రద్దు చేయించి యువతకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# వందశాతం సీసీరోడ్లు, డ్రైనేజీలు పూర్తి చేస్తాం

**- జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

**- జడ్చర్ల మున్సిపాలిటీలో రూ.44లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై29, ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీలో 100శాతం అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని రూ.44లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మొదటగా 25వ వార్డు లక్ష్మీనగర్ కాలనీలో రామాలయం ప్రాంగణంలో రూ.15లక్షలతో కమ్యూనిటీ హాల్, ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 20వ వార్డులో రూ.20లక్షలతో అండర గ్రౌండ్ డ్రైనేజీకి శంకుస్థాపన చేశారు. అనంతరం 9వ వార్డులో రూ.9లక్షలతో బాలమ్మ గుడిసెలు కాలనీలో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలువురు 9వ వార్డు చీకూరి గుడిసెలు ప్రాంతానికి చెందిన బీజేపీ నాయకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.అనంతరం బీఆర్‌ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ మండలాధ్యక్షుడు వీరేశ్ మాతృమూర్తి కీ.శే.సుగుణవతి దశదినకర్మలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవీందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నెం గోవర్ధన్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పిట్టలమురళి, కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్‌రెడ్డి, చైతన్యచౌహాన్, లత. శశికిరణ్, ముడా డైరెక్టర్లు ప్రీతం, శ్రీకాంత్, నాయకులు రామ్మోహన్, నాగిరెడ్డి, సాయిరాం, బృందం గోపాల్ పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## నీటితో కళకళలాడుతున్న కోయిల్‌సాగర్



25 ఫీట్లకు చేరిన కోయిల్‌సాగర్ నీటిమట్టం దృశ్యం

**దేవరకద్ర,జూలై 29 (ప్రభాతవార్త):** జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌లో రోజురోజుకు నీటిమట్టం పెరుగుతుంది. తీలేర్ పంప్‌హౌజ్ నుండి ప్రాజెక్టుకు కృష్ణజలాల తరలింపు ఇటీవల నిలిపివేశారు.వర్షాలు పడు తుండటంతో వాటిని నిలిపివేశారు.వర్షాలు కురుస్తుండటంతో కోయిలకొండ, అంకిళ్ల వాగుల నుండి ప్రాజెక్టులోకి నీరు వచ్చి చేరడం ప్రారంభమైంది.దీంతో శనివారం సాయంత్రం నాటికి ప్రాజెక్టులో నీటిమట్టం 25 ఫీట్లకు చేరింది. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ఇంకా 7.5 ఫీట్ల మేర నీరు వచ్చి చేరితే ప్రాజెక్టు షెట్టర్లను తెరుస్తారు. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వస్తుంది. ప్రాజెక్టును చూడటానికి వచ్చే పర్యాటకుల సంఖ్య కూడ క్రమేపి పెరుతుంది.

## 108 అంబులెన్స్‌లో ప్రసవం: తల్లి బిడ్డ క్షేమం



**గండీడ్, జూలై 29 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని జక్కులపల్లి గ్రామానికి చెందిన చెన్నమ్మ (23) పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్‌కు సమా చారం అందించారు. తక్షణమే చెన్న మ్మను ఆసుపత్రికి తరలిస్తుండగా పురిటి నొప్పుడు అధికమవడంతో కష్టపడి అంబులెన్స్‌లోనే శనివారం సుఖ ప్రసవం చేశారు. ఆడబిడ్డకు జన్మనించారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు. దీంతో 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి అసద్, ఫైలట్ శంషుద్దిన్‌లకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## బాధితురాలికి ఆర్థిక సాయం



**కెటిదొడ్డి, జూలై 29 (ప్రభాతవార్త):** గతవారం రోజులుగా అకాల వర్షం కారణంగా కెటిదొడ్డి మండల పరిది లోని ఇర్కిచేదు తండా గ్రామంలో ఇండ్లు కూలిపోయిన విషయం తెలి సిన వెంటనే బాధి తురాలికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి దృష్టికి తీసు కువెళ్లారు. శనివారం జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే స్వగృ హంలో ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి చేతుల మీదు గా బాధితురాలికి ఆర్థిక సహాయం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కెసిఆర్ త్వరలోనే అమలు చేయబోయే గృహలక్ష్మి పథకంలో ప్రాధా న్యత కల్పిస్తామని అన్నారు.

## సొంత గూటికి చేరిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు

గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే



**గద్వాల (ప్రతినిధి,జూలై 29 ప్రభాతవార్త):** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల మండల పరిధిలోని గోనుపాడు గ్రామానికి చెందిన యువ నాయకులు వడ్డె వెంకటేష్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, ఎంపిపి ప్రతాప్‌గౌడ్, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మాజిద్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయుడు, శాంతన్న, గద్వాల పార్టీ యూత్ అధ్యక్షుడు వేణు పాల్గొన్నారు.

## తెలంగాణ కోపరేటివ్ బ్యాంక్ ఉద్యోగస్తుని సన్మానించిన గోపల్‌దిన్నె సర్పంచ్

**వీపనగండ్ల,జూలై29,ప్రభాతవార్త:** గోపల్‌దిన్నె గ్రామానికి చెందిన నిర్మల భర్త కృపాకర్‌రెడ్డి కుమా రుడైన శివకుమార్‌రెడ్డి హైదరా బాద్‌లో తెలంగాణ కోపరేటివ్ బ్యాం కులో ఉద్యోగం పొందిన సందర్భం గా గ్రామ పంచాయతీ, గ్రామ రైతుల ఆధ్వర్యంలో శనివారంగ్రామ పంచా యతీ దగ్గర శివకుమార్‌రెడ్డిని గ్రామ సర్పంచ్ విజయ్, ఉప సర్పంచ్ కురుమ య్య, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కురుమయ్య, మాజీ ఎంపి టిసి ఆంజనేయులు,సింగిల్‌విండో డైరెక్టర్ ఎల్లస్వామి వార్డు సభ్యులులలితమ్మ, మహిళా సంఘం నాయకురాలు కవిత, రైతులు కాజేశ్వ ర్‌రెడ్డి, చింతలయ్య, రాములు, రవిల సమక్షంలో సన్మానించారు. ఈ సంద ర్భంగా గ్రామ సర్పంచ్ విజయ్,జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి మాట్లాడుతూ... ఇప్పుడున్న ఉద్యోగ పోటీ పరిస్థితుల్లో బాగాచదివి మంచిఉద్యోగం పొందినం దుకు వారి కుటుంబానికి గోపల్‌దిన్నె గ్రామానికి పేరుతెచ్చినందుకు వారిని అభినందిస్తు రానున్న రోజుల్లో మన గ్రామం నుండి మంచిగా చదివి ఉద్యో గాలు వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని,ఆ రకంగా చదివే నిరుపేద విద్యా ర్థులకు సహకారం అందిం చడం జరుగుతుందని వారన్నారు. చదువే సమా జంలో ఉన్నత స్థితిలో నిలబెడుతుందని,ఆత్మగౌరవంతో నిలబడడానికి అవకా శం ఉంటుందని, పోటీ పరీక్షల్లోనెగ్గాలని, ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని, మన ఊరికి పేరు తేవాలని అన్నారు.

## మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలి

**అడ్డాకుల,జూలై29,ప్రభాతవార్త:** మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న హింస ను అరికట్టి ప్రజల మధ్య శాంతియుత వాతావరణం నెలకొల్పాలని కెవిపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మణిపూర్‌లో జరుగుతున్న హింసా ఘటన లను నిరసిస్తు కెవిపిఎస్ ఆధ్వర్యంలో శనివారం అడ్డాకుల మండలంలో అంబే ద్కర్ విగ్రహం ముందు ధర్నా నిర్వహించారు. కెవిపిఎస్ మహబూబ్ నగర్ జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజు అధ్యక్షతన జరిగిన ధర్నాలో ప్రసాద్ మాట్లాడుతూ...బీజేపీ ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం మణిపూర్ రాష్ట్రంలో ప్రజల మధ్య చిచ్చు రేపుతోందని విమర్శించారు. మూడు నెలలుగా ఆ రాష్ట్రంలో ప్రజలమధ్య అశాంతి నెలకొందని వందల మంది మృతి చెందారని వేలాది మంది నిరాశ్ర యులయ్యారని తెలిపారు. శాంతిని నెలకొల్పాల్సిన కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా దాన్ని పెంచి పోషిస్తున్నాయని అన్నారు. ఈ అడ్డాకల్ కెవిపిఎస్ సభ్యులు మునగాల కాశీం బాబు,తరుణ్ రాజు,ప్రేమ్ కుమార్,రాజేష్,మునగాల బాలన్న, చందు, బాలరాజు, దినేష్ పాల్గొన్నారు.

## యాదవ యుద్ధభేరిని జయప్రదం చేద్దాం

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 29 ప్రభాతవార్త:** వచ్చేనెల ఆగస్టు 13న హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో యాదవులకు జనాభా దామాషా పద్ధతిన రాజకీయ వాటా కల్పించాలని ప్రధాన డిమాండ్‌తో జరగనున్న యాదవ యుద్ధభేరికి పెద్ద ఎత్తున యాదవులు హాజరు కావాలని అచల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి వై. రవికుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం భవనంలో అంజన్నయాదవ్ అధ్యక్షతన జరిగిన యాదవ విద్యావంతుల వేదిక జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ యాదవ్, తెలం గాణ యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలుయాదవ్ బైకానిలు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ విద్యావంతుల వేదిక మండల జిల్లా తాలూకా కార్యకర్తలందరూ కలిసి మెలిసి ఐకమత్యంగా పనిచేసే యాదవ సోదర సోదరీమణులను ఈ సమావేశానికి పెద్ద ఎత్తున హాజరయ్యేటట్లుగా చూడాలని కోరారు. సమావేశంలో ఈద బుచ్చన్న యాదవ్‌ను మహబూబ్‌నగర్ పట్టణ యాదవ విద్యావంతుల వేదిక అధ్యక్షులుగా విష్ణువర్ధన్ యాదవ్, మహబూబ్‌నగర్ నియోజకవర్గ ఉపాధ్య క్షులుగా సంతోష్ యాదవ్‌ను కోయిల్‌కొండ మండల అధ్యక్షులుగా నియమిం చారు. నూతనంగా సిఐగా ప్రమోషన్ పొందిన గోపాల్ యాదవ్‌ను సన్మానించారు. సమావేశంలో యాదవ విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి భరత్‌కుమార్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు మద్దిలేటి యాదవ్, మహబూబ్‌నగర్ నియోజకవర్గం అధ్యక్షులు జి. రవిప్రకాష్‌యాదవ్, గోపాల్ యాదవ్ ఇతర యాదవ పెద్దలు పాల్గొన్నారు.

# శాంతి సోదరభావాన్ని పెంపొందించుకోవాలి

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

**అమరచింత,జూలై29,ప్రభాతవార్త:** మానవాళిలో ప్రతి ఒక్కరు తోటి వ్యక్తుల పట్ల శాంతి సోదరభావాన్ని పెంపొందించుకోవాల్సిన అవ సరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పేర్కొ న్నారు. శనివారం మొహరం పండుగ సందర్భంగా అమరచింత మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద పీర్ల మసీదును ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి దర్శించుకుని పెద్ద పీర్లకు పూలు సమర్పించి ప్రత్యేక ప్రార్ధనతలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... త్యాగ గుణం, వీరత్వ స్ఫూర్తి, ఐక్యతకు ప్రతీకగా మొహ రం వేడుకలు జరుకుంటారని ఆయన అన్నారు. అమరచింత పెద్ద పీర్ల మసీదు నూతన భవనం కోసం ఐదు లక్షల మంజూరు చేస్తు న్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా పీర్ల మసీదు నిర్వా హకులుఎమ్మెల్యే చిట్టెంకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్,



పీర్లను దర్శించుకున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎ రాజు, మాజీ జడ్పీటీసీ హెచ్‌బి రాజేం దర్ సింగ్, టీఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, నర్సింలుగౌడ్, కౌన్సిలర్లు సింధు లెనిన్, కో ఆప్షన్ సభ్యులు ఏపీ రాజేందర్,శానవాజ్, షాహీన్ రఫీ,నాయకులు చిన్న బాలరాజు, కమలాకర్ గౌడ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మన్యంకొండస్వామిని దర్శించుకొన్న కలెక్టర్ దంపతులు

-కలెక్టర్ దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం
-కలెక్టర్‌కు దేవస్థానం చరిత్రను వివరించిన చైర్మన్

**దేవరకద్ర,జులై 29 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారిని శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ రవినాయక్ దంప తులు దర్శించుకొన్నారు.ఈ సందర్భంగా దేవస్థానానికి మొదటిసారి వచ్చిన జిల్లా కలెక్టర్ రవినాయక్ దంపతులకు దేవస్థానం వద్ద పూర్ణ కుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం కలెక్టర్ దంపతులు దేవస్థానంలో స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు.ప్రత్యేక అబి షేకాలు,అర్చనలు నిర్వహించారు.కలెక్టర్ దంపతులపై దేవస్థానం చైర్మె న్,వంశపారవపర్య ధర్యకర్త అళహరి మధుసూధన్‌కుమార్ అక్షింతలు



మన్యంకొండ దేవస్థానం వద్ద కలెక్టర్ దంపతులు



మన్యంకొండలో కలెక్టర్‌కు దేవస్థానం చరిత్రను వివరిస్తున్న చైర్మన్

చల్లి ఆశిర్వచనం పలికారు.అలాగేస్వామి వారి శేషవస్త్రంతో వారిని సత్క రించారు.స్వామి వారి ప్రసాదాన్ని కూడ వారికి అందజేశారు.

**శివాలయంలో,అలివేలుమంగతాయారు దేవస్థానాలలో కలెక్టర్ పూజలు..**

అలాగే మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం పక్కనున్న అనుబంద దేవాలయమైన శివాలయంలో కూడ కలెక్టర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే దిగువ కొండ వద్దనున్న శ్రీ అలి వేలుమంగతాయారు దేవస్థానం వద్ద కూడ కలెక్టర్ దంపతులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మన్యంకొండ దేవస్థానం చరిత్రను దేవ స్థానం చైర్మెన్‌అళహరి మధుసూధన్‌కుమార్ కలెక్టర్‌కు వివరించారు. దేవ స్థానం వంశవృక్షం పటాన్ని వారికి చూయించారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్,డిప్యూటి తహశీల్దార్‌లతో పాటు దేవస్థానం పర్య వేక్షకుడు నిత్యానందచారి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం

● అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం : కాంగ్రెస్ నాయకులు

**గద్వాల ప్రతనిధి,జులై 29 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కట్టించిన డబుల్ బెడ్‌రూం లోకి సందర్శించడానికి వెళ్తూ ఉంటే దౌర్జన్యంగా, దుర్మార్గంగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి బానిసత్వాలుగా పోలీసులు అక్రమ అరెస్టు చేయడాన్ని ఖండిస్తు న్నామన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ పాల్గొన్నారు. పటేల్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ వ్యవహరిస్తున్న తీరు సిగ్గుచేటని ఇలాంటి ప్రభుత్వము ఎన్నడూ ప్రజలు



కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

చూడలేదు. ఎందుకంటే ప్రజల కోసం కడుతున్న డబుల్ బెడ్‌రూంలు, ఇండ్లు 9 సంవత్సరాలైనా పూర్తి కావడం లేదన్నారు. గద్వాలలో అయినా కొన్ని పూర్తయితేకూడా ప్రజలకు ఇచ్చే పరిస్థితి లేదు ఎందుకంటే గత ఎన్నికలలో గద్వాల వార్డులలో ఆటోలో ఎక్కించుకుని ప్రజలకు చూపెట్టారు. ఈడబుల్ బెడ్‌రూం నీది అని ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకుని ఇప్పుడు వేరేవాళ్లకి ఇస్తే ఎన్నికల సమయంలో ప్రజల దగ్గరకు వెళ్లడానికి ఇబ్బందిగా ఉంటుందని డబుల్ మెడ్‌రూంలు ఇవ్వకుండా ఆలస్యం చేస్తున్నారన్నారు. ప్రజలను మోసం చేస్తున్నారని వాపోయారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి, ఆచారి, పిసిసి డెలిగేట్ సీనియర్ కౌన్సిలర్ శంకర్, సీనియర్ నాయకులు బల్గేరా నారాయణరెడ్డి, సీనియ్ నాయకులు వీరబాబు,పట్టణ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు మొహ్మద్ ఇసాక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ షేక్ జమాల్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, జిల్లా మైనార్టీల అధ్యక్షులు కిఫాయత్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అలెగ్జాండర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్ర దినేష్, ధరూర్ మండల అధ్యక్షులు శ్రీకాంత్‌గౌడ్, కార్యదర్శి జాంగీర్,పట్టణ ప్రధాన కార్యదర్శి శాశా, నాయకులు మొనుద్దిన్,సేవాదళ్ నాయకులు బీసన్న,పట్టణ కార్యదర్శి ఎండిహిదాయత్, పట్టణ కార్యదర్శి జలీల్, నాయకులు ఖాజా, కొత్తపల్లి అక్బర్, కాంగ్రెస్ నాయకులు కొత్త గణష్, అయిజ పట్టణ బిసి సెల్ అధ్యక్షులు బస్వరాజ్, జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షులు పాండురంగ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని పోస్టుకార్డు ఉద్యమం

**గద్వాల ప్రతినిధి,జులై 29 ప్రభాతవార్త:** టియుడబ్ల్యుజె (ఐజెయు) తెలం గాణ రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్, ప్రధాన కార్యదర్శి విరహత్‌అలీ ఆదేశాల మేరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతో పాటు ఉచిత వైద్య సదు పాయం హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరుతూ టీయుడబ్ల్యుజె ఐజెయు జోగులాంబ గద్వాల జిల్లాశాఖ ఆధ్వర్యంలో పోస్టుకార్డు ఉద్యమం ద్వారా నిరసన కార్యక్రమం చేపట్టారు. శనివారం గద్వాల పట్టణంలోని గద్వాల ప్రధాన పోస్టాఫీస్ కార్యాలయంవద్ద కెసిఆర్‌కు జర్నలిస్టుల సమ స్యలు, డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ పోస్టు కార్డులపై రాసి విజ్ఞప్తి చేశారు. అనంతరం పోస్టు కార్డులను పోస్టాఫీస్ బాక్స్‌లో వేశారు. కార్యక్రమంలో టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా అధ్యక్షుడు రవిందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, ముస్తప్ప, శ్రీను, ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ, కోశాధికారి చుక్క సుదర్శన్‌రెడ్డి,నాయకులు జ్యోతి శ్రీనివాస్,



పోస్టుకార్డు ఉద్యమం చేపట్టిన జర్నలిస్టులు

వెంకటేశ్వర్‌గౌడ్,మద్దిలేటి, సిరాజుద్దిన్,ఆంధ్రజ్యోతి వెంకటేష్, ఇబ్రహీం, ధరూర్‌రవి, మధురెడ్డి, చుక్క సుదర్శన్‌రెడ్డి, వెలుగు వెంకటేష్, రామాంజనేయులు,రఘు,అనిల్, మహబూబ్‌పాష, వెంకటేష్‌నాయుడు, కెటిదొడ్డి విష్ణు, శంకర్, ఎండి ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ అభివృద్ధికి సహకరించండి

**మల్దకల్,జులై 29 ప్రభాతవార్త:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయం భూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణమాన్య పట్వారి ప్రహ్లాదరావు, కార్యనిర్వహణాధికారి సత్యచంద్రారెడ్డి తెలిపారు. శనివారం దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమా వేశంలో ఆలయ చైర్మన్ మాట్లాడుతూ మల్దకల్ శ్రీ తిమ్మప్పస్వామి దేవా లయం అపర తిరుపతగా చేయాలని దైవ సంకల్పం అనుసారం దేవాల యానికి సప్త ద్వారములు ఏర్పాటు చేయాలని సంకల్పించుకోగా మొదటి ద్వారా బాణాల శేషఫణి, రెండవ ద్వారం తన ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు, మూడువ ద్వారానికి ఇంకా ఎవరు దాతలు రాలేదని, నాలు గోద్వారం శ్యాంసుందర్, శివశివాని స్కూల్ ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు తెలిపారు.అలాగే దేవాలయంలో ఉత్తర ద్వారం పెద్దొడ్డి రామకృష్ణ చేయిస్తున్నాడని, ఇంకా దక్షిణ ద్వారం, విష్ణువు, లక్ష్మిదేవి ద్వారాలను దాతలు ముందుకు వచ్చి చేయించాలని తెలిపారు. టేకు, కలపతో రమ ణీయంగా విగ్రహాల రూపులను తయారు చేయించి బ్రహ్మోత్సవాల లోపు సప్తద్వారాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే విష్ణు వైకుంఠ,లక్ష్మిదేవి ద్వారాలకు వెండి కవచాన్ని తొడిగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. దేవాలయం మొత్తం సిసి వేయించి గ్రానైట్ వేయించడానికి దాతలు ముందుకు రావాలని అన్నారు. ప్రస్తుతం ఒకటవ ద్వారం నుండి 4వ ద్వారం వరకు ర్యాలంపాడు భక్తుడు నరసింహులుగౌడ్ సిసి, గ్రానైట్ వేయించి క్యూలైన్ కొరకు ముందస్తుగా



మాట్లాడుతున్న ఆలయ చైర్మన్

ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.దేవాలయ అభివృద్ధిలో అనేకమంది సహకరిస్తున్నందున ధన్యవాదాలు తెలిపారు.ఈఓ సత్యచంద్రారెడ్డి మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధిలో భాగంగా దాతలు విశేషంగా స్పం దించి సహకరిస్తున్నారని తెలిపారు. రేకులషెడ్లు, ముందు భాగం దేవాల యం లోపలి భాగం వేయించారని, రథాన్ని దామ శంకరయ్య చేయిం చారని తెలిపారు.కోనూరు పరిశుభ్రం చేశామని,పవిత్ర జలాలతో ఉద యం బిందెసేవా ద్వారా శ్రీ స్వామివారికి అభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అలాగే సప్తద్వారాల ఏర్పాటుకుగాను దాతలు ముందుకు వస్తే ఇంకా మిగిలిన ద్వారాలుపనులను బ్రహ్మోత్సవాలలోపు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. సమావేశంలో ఆలయ అర్చకులు మధుసూధనాచారి, రవి,రామచంద్రారెడ్డి, వీరారెడ్డి, నరసింహులుగౌడ్ భక్తులు పాల్గొన్నారు.

# నేటి సమావేశాన్ని విజయవంతం చేద్దాం రండి

**గద్వాల ప్రతినిధి,జులై 29 ప్రభాతవార్త:** నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలో గంజి రోడ్డులోని పరివార్ ఫంక్షన్ హాల్‌లో నేడు ఉదయం 10.30 గం.లకు తెలంగాణలో సదువు ఎట్లుంది, ఎట్లుండాలే? అనే అంశంపై సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎస్‌డిఎఫ్ కన్వీనర్ ఆకురూరి మురళి, కో కన్వీనర్ డా. సంగంరెడ్డి పృథ్వీరాజ్ తెలిపారు. ముఖ్యఅతిథులుగా రిటైర్డ్ ఐఎఎస్, సోషల్ డెమో క్రటిక్ ఫోరం (ఎస్‌డిఎఫ్) కన్వీనర్ ఆకునూరి మురళి, కో కన్వీనర్ సంగంరెడ్డి పృథ్వీరాజ్ యాదవ్ హాజరవుతారని సమావేశాన్ని విజయ వంతం చేయాల్సిందిగా మేధావులను, ఉపాధ్యాయులను, విద్యార్థినీ, విద్యార్థులను ఆహ్వానిస్తున్నట్లు విలేఖరుల సమావేశంలో నడిగడ్డ



మాట్లాడుతున్న రంజిత్‌కుమార్

హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో గొంగళ్ల రంజిత్‌కుమార్ అన్నారు.కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, నాయకులు తిమ్మప్ప, బలరాంనాయుడు,ప్రేమ్‌రాజ్, మీసాల కృష్ణన్న, గోపాల్ పాల్గొన్నారు.

## పాలమూరుకు కిషన్‌రెడ్డి రాక



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**గద్వాల ప్రతినిధి,జులై 29 ప్రభాతవార్త:** ఈ నెల 31వ తేదీన ఉమ్మడి మహ బూబ్‌నగర్ జిల్లా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి రానున్నట్లు జిల్లా ప్రధాన కార్య దర్శి రవికుమార్ ఎక్బోటే, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొట్టమొదటి సారిగా జిల్లాకు వస్తున్నట్లు తెలిపారు. ఆయన సోమవారం ఉదయం 11 గం.లకు సుభాష్ చంద్రబోస్ విగ్రహం నుండి క్లాక్‌టవర్ వరకు డబుల్ బెడ్‌రూమ్‌లు లబ్ధిదారులు, రానివారు అందరితో కలిసి ర్యాలీగా వెళ్లి అనంతరం డబుల్ బెడ్‌రూంలు రానివారిని ఉద్దేశించి మాట్లాడతారు. అనంతరం అన్నపూర్ణ గార్డె న్‌లో బూత్ అధ్యక్షులు, సోషల్ మీడియా ఇంఛార్జిలు, మండల అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శులు, జిల్లా నాయకులు ఆపైస్థాయి నాయకులతో సమావేశం ఉంటుందని అన్నారు.

## మత్స్యకారుల హక్కుల కోసం అందరూ ఐక్యంగా ఉండాలి



మాట్లాడుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పెబ్బేటి మల్లికార్జున్

**వీపనగండ్ల,జూలై29,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని గోవర్ధనగిరి గ్రామం లో గంగమ్మ పండుగ సందర్భంగా వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల అధ్యక్షులు పుట్ట బాలరాజుని వాకిటి ఆంజనేయులు, జిల్లా డైరెక్టర్లను ఘనంగా సన్మా నించిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం గంగమ్మ పండుగ సంద ర్భంగా వీపనగండ్ల మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో ఈ కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలెం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పెబ్బేటి మల్లికార్జున్ హాజరై మాట్లాడుతూ..మత్స్యకారుల హక్కు ల కోసం అందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. అలాగే వాకిటి ఆంజనేయులు మాట్లాడుతూ..మత్స్యకారుల సమస్యల మీద అండగా ఉంటా నని చెప్పారు. పుట్ట బాలరాజు మాట్లాడుతూ... ప్రభుత్వ పథకాలు , ఇన్సూ రెన్స్‌ల విషయం అనేక సలహాలు, సూచనలు చేశారు. పానుగల్ ఎంపీటీసీ కృష్ణ మాట్లాడుతూ... రాజ్యాధికారం దిశగా మత్స్యకారులు అడుగులు వేయా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోవర్ధనగిరి సొసైటీ అధ్యక్షులు జిల్లా డైరెక్టర్ మేకల సురేంద్ర బాబు, కొల్లాపూర్ పీఏసీఎస్ చైర్మన్ పెబ్బేటి కృష్ణ య్య, వెలటూరు సర్పంచ్ పల్లె మధు, అడ్వకేట్ ఉత్తరయ్య, వీపనగండ్ల అధ్యక్షులుచాపల వెంకటస్వామి, వివిధ గ్రామాల మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు, సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిసేవాసమితి దేవరకద్ర టౌన్ అధ్యక్షుడిగా బండహన్మిరెడ్డి



బండహన్మిరెడ్డిని సన్మానిస్తున్న సమితి సభ్యులు

**దేవరకద్ర,జులై 29 ప్రభాతవార్త:** దేవరకద్ర టౌన్ పాలమూరు రెడ్డిసేవా సమితి అధ్యక్షుడిగాస్థానికుడైన బండహన్మిరెడ్డి శనివారం ఏకగ్రీవంగా ఎన్ను కొన్నారు.దేవరకద్ర శ్రీనివాసగార్డెన్‌లో పాలమూరు రెడ్డిసేవాసమితి నూతన కార్యవర్గ ఏర్పాటు సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ సమావే శంలో ఈ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.అలాగే దేవరకద్ర నియోజక వర్గ అధ్యక్షుడిగా స్థానికుడైన కొండ శ్రీనివాస్‌రెడ్డిని ఎన్నుకొన్నారు. దేవరకద్ర మండల అధ్యక్షుడిగా పొట్లలి జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకొన్నారు. ఈ ఎన్నికలఇంచార్జిలుగాఇంద్రసేనారెడ్డి,మల్లు నరసింహ్మారెడ్డి వ్యవహరించారు.

**సమితి అభివృద్ధికి పాటుపడుతా : బండహన్మిరెడ్డి**

దేవరకద్ర మండలంలో పాలమూరు రెడ్డిసేవాసమితి అభివృధికి పాటుపడు తానని నూతన దేవరకద్ర టౌన్ పాలమూరు రెడ్డిసేవాసమితి అధ్యక్షుడు బండ హన్మిరెడ్డి అన్నారు.తనపై పెట్టుకొన్న పమ్మకాన్ని వమ్ముచేయకుండా కృషి చేస్తానన్నారు.తనను పాలమూరురెడ్డిసేవాసమితి దేవరకద్ర టౌన్ అధ్యక్షుడిగా ఎన్నుకొన్నందుకు సమితి సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్‌రెడ్డికి ఘన సన్మానం



**గద్వాల ప్రతినిధి,జులై 29 ప్రభాతవార్త:** జిల్లా అధికార ప్రతినిధి ఎంసి నందు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్‌రెడ్డితో గద్వాల నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి గురించి, గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీ లో పని చేసిన కార్యకర్తలను గుర్తించి జిల్లాస్థాయి, మండల స్థాయి పట్టణ స్థాయి పదవులు, జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా పద వుల నియామక పత్రాలు అందించడం జరిగింది. ఎన్నికైనవారు జిల్లా అధ్యక్షు లు పటేల్ ప్రభాకర్‌రెడ్డికి గౌరవ పూర్వకంగా సన్మానించడం జరిగింది. సన్మాన కార్యక్రమంలో కరుణాకర్ జిల్లా ఉపాధ్యక్షులు,ముప్పసాని విజయ్ కుమార్ డిసిసి జనరల్ సెక్రెటరీ, శ్రీకాంత్‌గౌడ్ ధరూర్ మండల అధ్యక్షులు, అలెగ్జాండర్ జిల్లా ఉపాధ్యక్షులు కలిసి ఘనంగా సన్మానించారు.

## ఘనంగా పండగ సాయన్న జయంతి

**నవాబ్‌పేట,జులై 29 ప్రభాతవార్త:** బహుజనులలోని పేదల కోసం పోరాటం చేసినవాడు పండగ సాయన్న అని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. నవాబ్‌పే టలో నిర్వహించిన పండగ సాయన్న జయంతికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పండగ సాయన్న ఒక ప్రాంతానికి పరిమితం కాదని, ఆనాటి బహుజనులలో ఉన్నపేదల కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. బడుగు వర్గాల వారందరికి అన్నం పెట్టిన మహనీయుడన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాతనే, బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేసిన మహనీయుల చరిత్రలు బయటకు వస్తున్నాయన్నారు. స్వరాష్ట్రంలోనే బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చెప్పారు.



పండగ సాయన్న జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## భిన్నత్వంలో ఏకత్వానికి పీర్ల పండగ ప్రతీక

● రాష్ట్ర పర్యాటక, ఆబ్కారి శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 29 ప్రభాతవార్త:** భిన్నత్వంలో ఏకత్వానికి పీర్ల పండగ ప్రతీక అని మంత్రి పేర్కొన్నారు. అలీ అక్బర్ పీరును మేదరి కులస్తులు దాదాపు వందేళ్ల నుంచి నిర్వహిస్తున్నారని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పాత ఆసుపత్రి సమీపంలో ఉన్న మేదరి కమ్యూనిటీ హాల్ వద్ద పీర్ల చావిడిలో ఏర్పాటు చేసిన అలీ అక్బర్ పీరును మంత్రి సందర్శించి దట్టి సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మొహరం పండగను ప్రజలు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. మొహరం పండగ వచ్చిందంటే హిందూ,ముస్లిం అని తేడా లేకుండా సందడి నెలకొంటుందని, తెలంగాణలో ఉన్న మత సామరస్యానికి మొహరం ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. లోకాయపల్లి సంస్థానం నుంచి అలీ అక్బర్ పీర్ల పండగ జరుగుతోందని అన్నారు. పీర్ల చావిడి కోసం స్థానిక మేదరుల విజ్ఞప్తి మేరకు రూ. 5 లక్షల నిధులను మంజూరు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, వైస్ ఛైర్మన్ గణేష్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కె. రాములు, మేదరి సంఘం నాయకులు చిట్యాల రాములు, రాజేందర్, చిట్యాల సుధాకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కులమతాలకతీతంగా పండుగలు నిర్వహించుకోవాలి

**కల్వకుర్తి, జూలై29 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కులమతాలకతీతంగా పండుగలు నిర్వహించుకోవడం మన సంప్రదాయమని కల్వకుర్తి మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బృంగి ఆనంద కుమార్‌లు అన్నారు. శనివారం మొహర్రం పండుగ వేడుకలను పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలోని రఘుపతిపేట రోడ్డులోని పీర్లచావిడి వద్ద ఏర్పాటు చేసిన పీర్లను కల్వకుర్తి మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్‌లు వేర్వేరుగా తమ బృందం సభ్యులతో దర్శించుకొని ప్రత్యేక ఫాతిహా కార్యక్రమంలో పాల్గొన్నారు. పీర్ల చావిడి కమిటీ సభ్యులు కల్వకుర్తి మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్‌లకు ప్రసాదాలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ షాహేద్, మాజీ ఛైర్మన్ రాచోటి శ్రీశైలం, కౌన్సిలర్లు ఏజాస్, తాహేర్‌అలీ, నాయకులురఫి,సాబేర్, జమీల్, నిర్వాహకులు ఏజాస్ తదితరులు ఉన్నారు.

## అలాయి ఆడిన డిసిసి అధ్యక్షుడు

**ఉప్పునుంతల, జూలై 29 ప్రభాతవార్త:** మత సామరస్యానికి అతిథిగా జరుపుకునే మొహరం ఉత్సవాలు మండలంలో ఘనంగా జరుపుకున్నారు. మండల పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి పిలుపు మేరకు మండలంలోని ఉప్పునుంతల, వెల్టూరు గ్రామాల్లో జరుగుతున్న మొహరం వేడుకల్లో కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని ప్రజలను ఉత్తేజపరిచారు. చావిడి వద్ద ఏర్పాటు చేసిన అలాయి వద్ద చప్పుడు దరువుతో నెమలికట్ట పట్టుకుని అలాయి చుట్టు అలాయి ఆడి కేరింతల మధ్య జనాలను ఉర్రూతలూగించారు. మాజీ ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణతో పాటు ఉప్పునుంతల, బల్మూరు మండల పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, వెల్టూరు ఎంపిటిసి రెడ్డిరెడ్డి రంగారెడ్డి, తిప్పర్తి జగన్మోహన్‌రెడ్డి, కొత్తచిన్న జంగిరెడ్డి, పెద్దిరెడ్డి బూషిరెడ్డి, కొత్త అచ్యుతారెడ్డి,తిప్పర్తి శేఖర్‌రెడ్డి,మండల యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మడ్డి తిర్పతయ్యగౌడ్, శేఖర్‌గౌడ్, సూరం ప్రశాంత్‌రెడ్డి, విండో డైరెక్టర్ ఆలూరి శ్రీనివాసులు, యువజన కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి యాట జనార్దన్,మైనార్టీ సెల్‌అధ్యక్షులు అజీమ్,సీనియర్ నాయకులు బుషిరాజ్, మల్లయ్య, ఆటో కృష్ణ, రాజమౌళి, బూత్ కమిటి అధ్యక్షులు ఎండి అబ్బు, కరీం, జమీల్,గౌస్,నిరంజన్, బాబా,పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ఆయా గ్రామాల ప్రజలు, మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## అనూష, స్వాతి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై29, ప్రభాతవార్త:** జడ్చర్ల మండలంలోని కొండేడ్ వద్ద దుందుభిలో గత వారం రోజుల కింద అనూష, స్వాతి మృతి చెందారు. ఈమేరకు టీపీసీసీ ఉపాధ్యాక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామిర్శించారు. చిన్నవయస్సులో పిల్లలు చనిపోవడం చాలా బాధాకరమని ఓదార్చారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున,రూ.10వేలు అందజేశారు. తాసిల్దార్ లక్ష్మీనారాయణకు ఫోన్ చేసి బాధిత కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరారు. ఇరు కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇల్లుమంజూరు చేయాలని,దళితబంధు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి నష్టపరిహారంగా రూ.2క్షలు అందజేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుక్కా వెంకటేష్, బూర్ల వెంకటయ్య, తిరుమల్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, కరాటే శ్రీను, గంగ్యానాయక్, లింగంపేట శేఖర్, కోడ్గుల్ శేఖర్, రామ్మూర్తి, మహేందర్‌గౌడ్, ఆంజనేయులు గౌడ్, యాదయ్య, శ్రీనునాయక్, వెంకటయ్యగౌడ్,రఘు పాల్గొన్నారు.

## వరి రైతులను ఆదుకోవాలి

**ఉట్కూర్, జూలై29 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గ్రామాలలో నిరంతరంగా కురుస్తున్న వర్షాలకు పత్తిపంటకు వైరస్ వచ్చి ఆకులు ఎండిపోయి పత్తి మొలకలు చనిపోతున్నాయి.కావున పత్తి రైతులకు ఎకరాకు 20 వేల నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని జిల్లా జలసాధన సమితి కో కన్వీనర్ హెచ్. నర్సింహ డిమాండ్ చేశారు. పత్తి విత్తనాలు నాటే సమయంలో వర్షాలు సకాలంలో పడక ఒకటికి రెండుసార్లు విత్తనాలు నాటారు. మొలచిన పత్తి మొలకలు నిరంతరం వర్షాలు పడటం వల్ల వైరస్ సోకి ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి విత్తనాలకు, కలుపు తీసేందుకు, డిఎపి, పిచికారి మందులకు సుమారు ఒక ఎకరాకు20 వేల వరకు పెట్టుబడి పెటారని చెప్పారు. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే అవకాశం లేదు. కావున పత్తి రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## మత్స్యకార మహిళా సంఘాలను ఏర్పాటు చేసుకోవాలి

**వనపర్తి టౌన్, జూలై29, ప్రభాతవార్త:** తెనుగు ముదిరాజ్ మహిళా సభ్యులు మత్స్యకార మహిళా సంఘాలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా అధ్యక్షులు నాగనమోని చెన్నరాములు ముదిరాజ్ అన్నారు. శనివారం వనపర్తి పట్టణ తెనుగు ముదిరాజ్ సంఘం మహిళా కమిటీ సమావేశాన్ని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చెన్నరాములు మాట్లాడుతూ... మత్స్యకార మహిళా సంఘాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే పథకాలను వినియోగించుకోవాలని, భీమా సబ్సిడీ రుణాలు పొందడం , పొదుపు వంటి కార్యక్రమాలు , స్వయం ఉపాధి అవకాశాల కోసం ప్రయత్నించాలని ఆయన పిలుపునిచ్చారు. యువత జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి మాట్లాడుతూ మహిళా ఐక్యత కోసం స్వయం అభివృద్ధి, ఆర్థిక సహకారం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశం జానంపేట లీలావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం లోసభ్యులు వాకిటి లక్ష్మి,సుజాత,జమ్ములమ్మ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నందిహిల్స్ కాలనీలో డెంగ్యూ కేసు నిర్ధారణ

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరిన మున్సిపల్ వైస్ ఛైర్మన్
- వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి నివారణ చర్యలు
- దగ్గరుండి పైరేత్రం స్ప్రే చేయించిన వాకిటి శ్రీధర్



**వనపర్తి వైద్య విభాగం, జూలై29, ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని నంది హిల్స్ కాలనీలో నివాసం ఉండే మహిళకు డెంగ్యూ నిర్ధారణ అయింది. విషయం తెలుసుకున్న మున్సి పల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్ జిల్లా వైద్య ఆరో గ్య శాఖ సిబ్బందితో కలిసి (పైరేత్రం) దోమల నివారణ ద్రావణం ఏరియా లోని గృహలలో వైద్య సిబ్బంది ద్వారా పిచికారి చేయించారు. ఈ సందర్భంగా వైస్ ఛైర్మన్ మాట్లాడుతూ... గత వారం రోజుల నుండి వర్షాలు కురుస్తున్నందున నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో దోమలు వృద్ధి చెంది ప్రజల కు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వివిధ రకాల విష జ్వరాలు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని అన్నారు. ఇంట్లో ఉన్న సంపులు, డ్రమ్ము లు, ప్లాస్టిక్ వస్తువులలో ఎక్కువ రోజులుగా నీరు నిల్వలు ఉండకుండా చూసుకోవాలని తెలిపారు.ఇంటి పరిసరాలలో వాడి పారేసిన ప్లాస్టిక్ గ్లాసులు ,కొబ్బరి బోండాలు,పాత టైర్లు ఉండకుండా చూసుకోవాలన్నారు. ప్రతి ఆది వారం ఉదయం 10:10 నిమిషాలకు ఇంట్లో ఉన్న వివిధ రకాల ప్లాస్టిక్ డబ్బాలు, పూల కుండీల వాటిలో లార్వాలతో ఉన్న నీటిని పారవేయాలని , అదే విధంగా ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్స్ గంధం రాజు, శ్రీనివాసులు, ఆశా కార్య కర్తలు మహేశ్వరి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మొహర్రం పండుగ వేడుకలు





**వెల్దండ, జూలై 29 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్, కుప్పగండ్ల, కొట్ర, రాచూర్, అజిలాపూర్ గ్రామాల్లో మొహర్రం వేడుకలను శనివారం పీర్ల చావిడి వద్ద తెల్లవారుజామున అలావ్‌ల వద్ద ఆటలాడి గ్రామంలో పీర్లను ఊరేగింపు నిర్వహించారు. సాయంత్రం పీర్ల చావిడి వద్దకు ప్రజలు చేరుకొని పీర్లకు దట్టీలు, మట్కీలు, మలిదలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామాల్లో మొహర్రం పండుగ కులమతాలకతీతంగా నిర్వహించుకున్నారు. పండుగ వేడుకల్లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని ఎస్ఐ తెలిపారు.

**దేవరకద్ర, జూలై 29 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం జీన్గరాలలో మొహర్రం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ పురవీధుల గూండా పీర్లఊరేగింపు నిర్వహించారు. సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి గ్రామ పెద్దల అధ్వర్యంలో ఈ వేడుకలను ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పీర్లను రకరకాల వెండి ఆభరణాలు,పూలతో అలంకరించారు. అలాగే మండలంలోని కౌకుంట్ల, గోపన్‌పల్లి, పెద్దరాజమూర్, చౌదర్‌పల్లి, జీన్గరాల, గద్దె గూడెం, డోకూర్ గ్రామాలలో మొహర్రం వేడుకలను సాంప్రదాయరీతిలో నిర్వహించారు. దాదాపు వారం రోజుల పాటు ఆయా గ్రామాలలో ఈ మొహర్రం వేడుకలను ఘనంగాఐక్యమత్యంగా నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు యుగేందర్, నరసింహారెడ్డి, బలరాం, ఉస్మాన్‌పూరి పాల్గొన్నారు.

**ఉప్పునుంతల, జూలై 29 ప్రభాతవార్త:** కుల, మతాలకతీతంగా, మతసామరస్యానికి ప్రతీకగా జరుపుకునే మొహరం ఉత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి. మొహరం వేడుకలు విజయవంతంగా జరుపుకున్న ప్రజలకు ఎంపిపి అరుణా నర్సింహారెడ్డి, డిసిసిబి డైరెక్టర్, ఉప్పునుంతల సింగిల్‌విండో ఛైర్మన్ సత్తు భూపాల్‌రావు, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ జక్కా చంద్రశేఖర్‌రెడ్డి, అచ్చంపేట పాలశీతలీకరణ ఛైర్మన్ కట్ట గోపాల్‌రెడ్డి, జడ్పీటిసి అనంత ప్రకాష్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బాలునాయక్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కాంగ్రెస్, భారాసా పార్టీల మండలఅధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, కొత్త రవిందర్‌రావులు ప్రత్యేకంగా అభినందించారు.

**కెటిదొడ్డి, జూలై 29 ప్రభాతవార్త:** శనివారం మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో మైనార్టీ మత పెద్దల ఆధ్వర్యంలో మొహరం (పీర్ల) పండగను శనివారం ఘనంగా నిర్వహించారు. హిందూ, ముస్లిం తేడా లేకుండా అందరు కలిసి కట్టుగా భక్తి శ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సువర్ణమ్మ, ఉపసర్పంచ్ లక్ష్మిదేవి, ఎంపిటిసి గోవిందరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ రఘుకుమార్‌శెట్టి, ముస్లిం మతపెదదలు సాలెం, బడేసాబ్, మండల కో ఆప్షన్ సభ్యుడు హుసేన్ పాల్గొన్నారు.

**ఇటిక్యాల, జూలై 29 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పాతర్ల, గార్లపాడు, మునగాల తదితర గ్రామాలలో శనివారం మొహరం పండగను పురస్కరించుకుని భక్తి శ్రద్ధలతో పండగను జరుపుకుని వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాతర్ల గ్రామంలో పెద్దకాసిం, చిన్నకాసిం 9 పీర్లను ముస్తాబు చేసి దాదాపు అర కిలోమీటర్ల మేర ఊరేగింపు కొనసాగించారు. మత సామరస్యానికి ప్రతీకగా మొహరం పండగను మండల పరిధిలోని గ్రామాలలో ఘనంగా నిర్వహించుకున్నారు.

**ఉట్కూర్, జూలై 29 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో హాసన్, హుసేన్ పీర్లను స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి దర్శనం చేసుకుని తట్టను సమర్పించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే మొహరం హిందువులు, ముస్లింలుఅందరు కలిసికట్టుగా పండగ మాదిరిగా జరుపుకుంటున్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి అశోక్‌గౌడ్, సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి, ఉపసర్పంచ్ బహదూర్ రెహ్మాన్, మాజీ జడ్పీటిసి అరవింద్‌కుమార్, వార్డు మెం బర్ సమీవుల్లా, తరుణ్, ముస్లిం పెద్దలు, యువకులు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**చిన్నచింతకుంట, జులై 29 ప్రభాతవార్త :** మత సామరస్యానికి, త్యాగానికి ప్రతీకగా నిలిచే మొహరం పండగను మండల ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.ప్రధాన వీధుల గుండా పీర్ల ఊరేగింపు కొనసాగింది. అనంతరం పీర్లను నిమజ్జనం చేయడంతో మొహరం పండగ ముగిసింది. మొహరం సందర్భంగా ఆయా గ్రామాల్లో పండగ వాతావరణం సంతరించుకుంది.

# బాధిత కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న యాదిలాల్

**కల్వకుర్తి, జూలై 29 ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన వర్షాలకు, ఇండ్లు కూలిపోయిన, దెబ్బతిని నష్టపోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కల్వకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ అండేకర్ యాదిలాల్ కోరారు. బాధిత కుటుంబాలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు అందించి మనోధైర్యం కల్పించాలన్నారు. టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యాదిలాల్ మాట్లాడుతూ వర్షాల తాకిడికి గ్రామీణ, అంతర్గత రోడ్లు కూడా చాలా చోట్ల దెబ్బతిన్నాయన్నారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల మూలంగా పంట పొలాల్లోకి కూడా నీరు చేరి అనేక మంది రైతులు పంటలు కోల్పోయి నష్టపోయారని తెలిపారు. ఉన్నత స్థాయి ప్రజా ప్రతినిధులు అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రభుత్వానికి నివేదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గత యేడాది వర్షాలకు పంటలు కోల్పోయిన రైతులకు నేటికి పరిహారం అందించలేదని, సీఎం కేసీఆర్ ఇచ్చిన మాటను నిలుపుకోవాలని యాదిలాల్ కోరారు. దెబ్బతిన్న రోడ్లను యుద్ధ ప్రతిపాదికన మరమ్మత్తు చేసి రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. రైతుబంధు పెట్టుబడి సహాయం కూడా 5 ఎకరాల లోపు రైతులకు మాత్రమే అన్యాయమని,మిగతా రైతులందరికి సహాయం అందకపోవడంతో పంటల పెట్టుబడికి ఇబ్బందులు పడుతున్నారని యాదిలాల్ పేర్కొన్నారు. లక్ష లోపు రైతుల పంట రుణాలు ప్రభుత్వం వెంటనే మాఫీ చేసి ఇచ్చిన మాటను నిలుపుకోవాలన్నారు. ఆయా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే టీడీపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు కాల మల్లయ్య, కండే భాస్కర్, అర్ధం నరసింహ, కండే సత్యనారాయణ, పంచాక్షరి, కుమార్‌గౌడ్, శ్రీధర్, వేణుమూర్తి తదితరులు ఉన్నారు.

## ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే ఆల

**చిన్నచింతకుంట, జులై 29 ప్రభాతవార్త:** ఎన్నికలప్పుడే పార్టీలు ఆ తర్వాత ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గూడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రఫీక్ భార్య జహీదాబేగం గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. మెరుగైన వైద్యం కోసం శనివారం తన స్వగృహంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి రూ. 2.50 లక్షల ఎల్ఓసి కాపీని రఫీక్ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ ఆపద సమయంలో సహాయం చేయాలి తప్ప పార్టీలు చూసు కోరాదన్నారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఎమ్మెల్యే ఆలను పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డి, జడ్పీటిసి భర్త వట్టెంరాము, గూడూరు గ్రామ సర్పంచ్ కాంతారావు, బిఆర్ఎస్ నాయకులు రంగారెడ్డి, కురుమూర్తి పాల్గొన్నారు.

## స్పీడు బ్రేకర్‌ను ఏర్పాటు చేయండి

**కృష్ణ, జూలై 29 ప్రభాతవార్త:** క్రిష్ణ మండలంలోని టై రోడ్డు దగ్గర నేషనల్ హైవే 167కు కనెక్టివిటీగా ఉన్న హిందూపూర్ సైడ్ నుండి వచ్చే రోడ్డు మీద స్పీడ్ బ్రేకర్‌ను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీహరి సూచించారు. గతకొన్ని సంవత్సరాలుగా చాలా ప్రమాదాలు జరిగి, ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని ఈరోజు కూడా రెండు లారీల మా కళ్ల ముందే హోటల్ మీదకు దూసుకెళ్లడం ప్రజలను ఎంతో భయాందోళనకు గురి చేసిందని అన్నారు. ఇలాంటి ప్రమాదాలు జరిగే చోటును ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించి నిర్మించిన కాంట్రాక్టర్‌ను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. వెంటనే స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయాలని లేని పక్షంలో నిరసనలను మరింత ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు. అటుగా వెళ్తున్న నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని ఆపి అక్కడ జరుగుతున్న సమస్యను వివరించి, తక్షణమే సమస్యను పరిష్కరించాలని కోరారు.

## అభివృద్ధి శ్రామికుడు.. రైతు బాంధవుడు

కల్వకుర్తి కాల్వ నీళ్లకు నడక నేర్పిన నాయకుడు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌తో ఎమ్మెల్సీ కసిరెడ్డి (ఫైల్)

**కల్వకుర్తి, జూలై 29 ప్రభాతవార్త:** అభివృద్ధి శ్రామికుడు..రైతు బాంధవుడు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి ప్రాంత అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ తన శాయశక్తులు కృషి చేస్తున్నారు. కల్వకుర్తి ప్రాంత రైతులకు ఎన్నో ఏళ్లుగా కలగా మిగిలిన కల్వకుర్తి కాల్వ నిర్మాణ పనులను వేగవంతం చేసి కల్వకుర్తి ప్రాంత రైతులకు నీరందించి రైతు బాంధవుడిగా నిలిచారు. ఎప్పటికప్పుడు సీఎం కేసీఆర్, ఐటీ శాఖ మాత్యులు కేటీఆర్‌లతో చర్చించి రైతుల సమస్యలను వివరిస్తూ కాల్వల నిర్మాణం కోసం భూములను అందించిన రైతుల పక్షాన నిలబడి వారికి నష్ట పరిహారం అందించడంలో ఎనలేని కృషి చేశారు. రైతు కష్టాలు తెలిసిన వ్యక్తిగా రైతు సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా సమస్యల పరిష్కారానికి తన వంతుగా సహాయ సహకారాలు చేపడుతూ వస్తున్నారు. కల్వకుర్తి ప్రాంత అభివృద్ధి ప్రధాతగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి నిలుస్తున్నారు.

## నాగర్‌కర్నూల్ ఎస్సీ నియోజకవర్గ నూతన కార్యవర్గం



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 29 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు మల్లెపల్లి జగన్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి వర్యులు నాగం జనార్ధన్‌రెడ్డి నివాసంలో రాష్ట్ర నాయకులు శశిధర్‌రెడ్డి సమ క్షంలో ఎన్నుకున్నారు. నియోజకవర్గ ఎస్సీ అధ్యక్షులుగా కుసునూరు సుధా కర్, తిమ్మాజీపేట మండల అధ్యక్షులుగా మోహన్‌కుమార్, తాడూర్ మండల అధ్యక్షులుగా బోనాసి లక్ష్మయ్య, తెల్కపల్లి మండల అధ్యక్షులుగా నడిగడ్డ జంగయ్య, బిజినపల్లి మండల అధ్యక్షులుగా వెలుగొండ పరుశరాములును ఏకగ్రీవంగా ఎన్నుకొని మల్లెపల్లి జగన్ నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రం అందించారు.

## జూరాల డ్యాం నుండి 30 గేట్ల ద్వారా నీటి విడుదల

కృష్ణానది తీర ప్రాంతం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ కె.సృజన

**గద్వాల ప్రతినిధి, జులై 29 ప్రభాతవార్త:** అధిక వర్షాల కారణంగా పై నుండి కృష్ణానదికి భారీగా వరద వస్తున్నందున నదీతీర గ్రామాల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ఇప్పటికే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ సిబ్బందిని నది తీర ప్రాంతంలో అందుబాటులో ఉంచినట్లు ఎస్పీ సృజన తెలిపారు. జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి కృష్ణానదికి పైనుండి నుండి లక్ష క్యూసెక్కుల వరద వస్తున్నందున పోలీస్ శాఖా పరంగా చేపట్టాల్సిందిగా అధికారులను సూచించారు. ఎగువ ప్రాంతం కర్ణాటక రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నందున కృష్ణానది ఉధృతంగా ప్రవహిస్తుందని నదిపరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు వాగులు,నదుల ఉధృతిని అంచని వేస్తూ నదీతీర వ్యవసాయ పొలాలలో ఉన్న రైతులను, గొర్రెలు, పశువుల కాపరులను అప్రమత్తం చేయాలని అన్నారు. అలాగే వరద ముంపుకు గురయ్యే అవకాశంఅవకాశంఉన్న గ్రామాలలో టామ్‌టామ్ వేయించి ప్రజలను అప్రమత్తం చేయాలని, నది పరివాహక ప్రాం తాలలో ప్రధాన పుష్కర ఘాట్లు అయిన బీచుపల్లి, జూరాల డ్యాం ఘాట్, గుందిమల్లలోని పుష్కరఘాట్‌లలోకి పర్యాటకులు నదిలోకి వెళ్లకుండా హెచ్చరిక బోర్డులు/ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించాలని సూచించారు.

**ఆనందంను విషాదం చేసుకోవద్దు:** సెలవు రోజులలో, సాధారణ రోజులలో జిల్లాలోని జూరాల డ్యాం, బీచుపల్లి వంటి పర్యాటక ప్రదేశాలకు వచ్చే వారు వరదల సమయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని, అక్కడి పోలీస్ వారి సూచనలు తప్పకుండా పాటించాలని సెల్ఫీల మోజులో పడి అజాగ్రత్తగా వెళ్లి సంతోషంగా ఉండే వారి కుటుంబాలను విషాదం చేసుకోవద్దని, ముఖ్యంగా యువత ఈ విషయంలో అజాగ్రత్తగా ఉండవద్దని ఎస్పీ సూచించారు.

## ఇల్లు కోల్పోయిన బాధితులకు రూ.10 లక్షల కేటాయింపు

**మక్తల్, జులై 29 ప్రభాతవార్త:** పట్టణంలో ఇల్లు కూలిపోయిన ఐదుగురు బాధితులకు ఒక్కొక్కరికి రూ. 5వేల చొప్పున ఆర్థిక సహాయం, రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను బిఆర్ఎస్ నేత విజెఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్‌రెడ్డి అందించారు. మున్సిపాలిటీ కేంద్రంలోని 12వ వార్డులో ఇటీవల కురిసిన వర్షానికి మహ్మద్‌గౌస్, యూసుఫ్, భానుబేగం, ఎండి నజీర్, షామిన్‌బేగంలకు చెందిన ఇల్లు కూలిపోయాయి. ఈ విషయం తెలిసిన వర్కటం జగన్నాథ్‌రెడ్డి సానుకూలంగా స్పందించి శనివారం బాధితులకు తక్షణ సహాయం కింద రూ.5 వేల నగదు రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలకుఇల్లుకూలిపోయినబాధితులకు సహాయం అందించడానికి సొంతంగా రూ10 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఎవరైనా బాధి తులుఇల్లు కూలిపోయినట్లయితే విజెఆర్ ఫౌండేషన్‌ను సంప్రదించాలని కోరారు.

## ఘనంగా పండగ సాయన్న జయంతి వేడుకలు

**ధరూర్, జులై 29 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని వైఎస్సార్ సర్కిల్‌లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ముదిరాజ్ ముద్దుబిడ్డ తెలంగాణ రాబిన్‌హుడ్ పండగల సాయన్న జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, గట్టుమండల అధ్యక్షుడు బలరాంనాయుడు, ధరూర్ మండల నాయకులు అడవి ఆంజనేయులు,ఆంజనేయులు, కృష్ణ,ప్రేమ్‌రాజ్, తిమ్మప్ప,లక్ష్మన్న, గోపాల్, కిష్టన్న, వెంకట్‌రాములు, ఆశన్న, నేతన్న,రమేష్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ డిగ్రీలో అడ్మిషన్ పొందుటకు 2 రోజులే గడువు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 29 ప్రభాతవార్త:** అంబేద్కర్ ఓపెన్ డిగ్రీలో చేరుటకు జూలై 31చివరి తేదీ నాగర్‌ర్నూల్ అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ సమన్వయకర్త వర్కాల శ్రీనివాస్ తెలిపారు. ఇంటర్, ఐటీఐ, ఏదైనా రెండేళ్ల డిప్లొమా కోర్సు పూర్తి చేసిన వారు ఓపెన్ డిగ్రీకి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా చదువు మధ్యలోనే ఆపేసిన గృహిణులు, యువతీ యువకులు, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరింత సమాచారం కోసం 7382929779 నెంబరును సంప్రదించాలన్నారు.

## ఇంటింటికి బీజేపీ..



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న తల్లోజు ఆచారి

**వెల్దండ, జూలై29 ప్రభాతవార్త:** మండలంలోని నారాయణపూర్ గ్రామంలో బీజేపీ మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోడీ 9 ఏళ్ల పాలనలో చేపట్టిన పథకాలను శనివారం బీజేపీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలు దేశస్థాయిలో ప్రజలందరికి అందుతున్నాయని, బీజేపీ పాలనలో దేశ ప్రజలందరు మోడీ పాలనను హర్షిస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వై.శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ జంగయ్యయాదవ్, ప్రధాన కార్యదర్శి దువ్వాసి రామస్వామి, పాండు,చారి,సత్యనారాయణతో పాటు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## కొట్ర గ్రామ గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన కమిటీకి నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, జూలై 29 ప్రభాతవార్త:** మండలంలోని కొట్ర గౌడ సంఘం నూతన కమిటీని వర్కింగ్ ప్రెసిడెంట్ తిర్మనదాస్ నాగరాజుగౌడ్ అధ్యక్షతన ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఉడత అల్లాజీగౌడ్, ప్రధాన కార్యదర్శి బాదేపల్లి అశోక్‌గౌడ్,ఉపాధ్యక్షులుగా నిరంజన్‌దాస్, కోశాధికారిగా తిర్మనదాస్ మల్లయ్యగౌడ్,కార్యదర్శులు అయిల్లనాగేశ్వర్‌గౌడ్, రామస్వామిగౌడ్, సంయుక్త కార్యదర్శిగా మడ్డి కన్నగౌడ్, యూత్ కమిటీ అధ్యక్షులుగా చంద్రశేఖర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి అశోక్‌గౌడ్, హరీష్‌లతో పాటు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన గౌడ సంఘం గ్రామ కమిటీకి నియామక పత్రం అందించారు. గ్రామంలోని గౌడ కులస్థుల అభివృద్ధి, సమస్యల సాధనకు కృషి చేయాలన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



మృతురాలి కుటుంబాన్ని పరామర్శిస్తున్న దృశ్యం

**వెల్దండ, జూలై 29 ప్రభాతవార్త:** మండలంలోని అల్లంతోటబావి తండాకు చెందిన బిక్నీ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతురాలి కుటుంబ సభ్యులను ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్,ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘ వేందర్‌రెడ్డి తరుపున ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని మరిచారు. అదే విధంగా సింగిల్‌విండో వైస్ ఛైర్మన్ సంజీ వ్‌కుమార్‌యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు.కార్యక్రమంలో సర్పంచ్‌ఇస్లావత్ కుమార్, సుధీర్, శంకర్,విజయ్,శక్రు,మన్య, రమేష్, నర్సింగ్,రాజు,లక్ష్మణ్, కొండల్, పుల్యా,సక్రు తదితరులు ఉన్నారు.

## మొహర్రం వేడుకల్లో పాల్గొన్న గొంగళ్ల రంజిత్‌కుమార్



**కెటిదొడ్డి, జులై29 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పాతపాలెం గ్రామంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ నాయకులు సుభాష్ ఆహ్వానం మేరకు పాతపాలెం గ్రామంలో మొహరం వేడుకల సందర్భంగా హాసుమాన్ సుభాన్ పీర్లను నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ దర్శించుకున్నారు.దర్గా దగ్గర ముస్లిం మతపెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ నాయకులు బట్టు రంగస్వామి నివాసంలో ఏర్పాటు చేసిన విందులో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో నడిగడ్డహక్కుల పోరాటసమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు ఆలూరు వెంకట్రాములు, కెటిదొడ్డి మండల అధ్యక్షులు, సమన్వయకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడు కుటుంబాన్ని పరామర్శించిన జెడ్పీటీసీ



పాత్రికేయుడు వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న జెడ్పీటీసీ

**వంగూరు, జూలై29 ప్రభాతవార్త:** కల్వకుర్తి ప్రింట్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు పెరుమాళ్ల వెంకటయ్య తండ్రి పి.చెన్నయ్య ఇటీవల అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న వంగూరు మండల జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి జాజాల గ్రామానికి చేరుకొని చెన్నయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. కుటుంబ సభ్యులను పరామర్శించి జెడ్పీటీసీ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో జాజాల గ్రామ ఎంపీటీసీ గడ్డం వెంకటమ్మ చిన్నయ్య,గ్రామ నాయకులు కొండల్‌రెడ్డి, వి.లక్ష్మయ్య, పి.కృష్ణయ్య, బాలస్వామి, చందు తదితరులు ఉన్నారు.

## కల్వకుర్తి మండల గౌడ యువజన సంఘం అధ్యక్షులుగా పలుస నరేష్‌గౌడ్ ఎన్నిక

**కల్వకుర్తి, జూలై29 ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు పట్టణ కేంద్రంలో శనివారం కల్వకుర్తి పూర్వపు తాలూకా గౌడ సంఘం సభ్యులు,గౌడ సోదరులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఆత్మీయ సమ్మేళనంలో కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల అధ్యక్షులతో పాటు యువజన సంఘం అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కల్వకుర్తి మండల గౌడ యువజన సంఘం నూతన అధ్యక్షులుగా మార్చాల గ్రామానికి చెందిన పలుస నరేష్‌గౌడ్, కోశాధికారిగా జంగయ్యగౌడ్‌లను మార్కెట్ కమిటీ ఛైర్మన్ విజయ్‌గౌడ్ ఆధ్వర్యంలో మండల గౌడసంఘం సభ్యులను ఎన్నుకున్నారు. ఎన్నికైన అధ్యక్ష, కోశాధికారితో పాటు నూతన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కల్వకుర్తి పూర్వపు తాలూకాలోని గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.





టి30, టి60 టికెట్లను ప్రయాణికులను అందజేస్తున్న డిఎం సుధ

## రోడ్లు బాగుంటే అన్ని రూట్లలో బస్సులు నడిపిస్తాం

**-నర్సాపూర్ డిపో మేనేజర్ సుధ**

**కౌడిపల్లి, జూలై 29, ప్రభాతవార్త:** జిల్లాలో పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులు అందుబాటులో ఉండటంతో నర్సాపూర్ డిపో నుంచి అన్ని గ్రామాల్లో రోడ్డు మార్గం ఉంటే తప్పకుండా బస్సులను నడిపిస్తామని డిఎం సుధ అన్నారు. నూతనంగా డిఎం పదవి బాధ్యతలు చేపట్టి మొదటగా కౌడిపల్లి బస్టాండ్‌లో నిర్వహిస్తున్న బస్సు పాసు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం టి 30, టి 60 బస్సు టికెట్లను ఆమె ప్రారంభించి ప్రయాణికులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డిని మరో ప్రయాణికులు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్టీసి యాజమాన్యం ప్రయాణికులు ఎగువ, దిగువ బస్సు చార్జీలను కాను ఒకేసారి టి 30 టికెట్లను రూ. 50లకు కొనుగోలు చేస్తే 30కిల్లో మీటర్ల వరకు ఉపయోగపడుతుందన్నారు. టి60 టికెట్లను రూ. 100 కొంటే 60 కిల్లో మీటర్ల వరకు ఎగువ, దిగువకు ఉపయోగించుకోవచ్చని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈమె తోపాటు అసిస్టెంట్ మేనేజర్ వీరాబాబు, పిఆర్వో రమేష్, నర్సాపూర్ సిస్టమ్ సూపర్ వైజర్ వెంకట్‌గౌడు, సిబ్బంది నాగరాజు గౌడ్, పోచయ్య, భూమయ్య, బెస్త శేఖర్, కౌడిపల్లి బస్సు పాసు కౌంటర్ ఇంచార్జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సస్యరక్షణ పద్ధతులపై అవగాహన



సస్యరక్షణ పద్ధతులపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

**రామాయంపేట, జూలై 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ వెంకటాపూర్ గ్రామంలో కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం- హైదరబాద్ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా శిబిరాన్ని డిప్యూటీ డైరెక్టర్ కిష్టారెడ్డి ఆదివారం ప్రారంభించారు. సహయ సస్యరక్షణ అధికారి నీలారాణి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 వారాల పాటు పత్తి పంటలు వచ్చే చీడ పీడలపై సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించి తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందేలా రైతులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి యొక్క పత్తి పంటలో ప్రస్తుతం ఉన్న సమస్యలు తెలుసుకోవడం జరిగిందని నీలారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో కుమారి స్రవంతి, రైతులు యాదయ్య, శ్రీకాంత్, పరశురాములు, రాములు తదితరులు పాల్గోన్నారు.

## దోసపల్లిలో అభివృద్ధి పనులకు శ్రీకారం



దోసపల్లిలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ కవిత

**మనూర్, జూలై 29, ప్రభాతవార్త:** మండలంలోని దోసపల్లి గ్రామంలో 20 లక్షల ఎస్‌డిఎఫ్ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ కవిత సంజుకుమార్ శనివారం పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ కవిత సంజుకుమార్ మాట్లాడుతూ 20లక్షల రూపాయల అభివృద్ధి పనులతో గ్రామం అభివృద్ధి వైపు దూసుకుపోతుందన్నారు. గ్రామానికి నిధులు మంజూరయ్యేలా సహకరించిన మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిలకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు హనుమత్‌పాటిల్, శివరాజ్ సంగ్‌శెట్టి రాజు, సంతోష్, బస్వరాజ్, యాదిగోడ తదితరులు పాల్గొన్నారు.

## కేతకిలో ఆర్‌డిఓ వెంకటరెడ్డి పూజలు



శ్రీ కేతకి ఆలయాన్ని దర్శించుకున్న ఆర్‌డిఓ వెంకటరెడ్డి

**ఝరాసంగం, జూలై 29, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీ కేతకి సంగమేశ్వరస్వామి ఆలయాన్ని శనివారం ఆర్‌డిఓ వెంకరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ వెంకరెడ్డి పాద ప్రక్షాళన చేసుకుని గర్బగుడిలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆర్‌డిఓకు ఆశీర్వచనాలుచేసి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి, ప్రధాన అర్చకులు బసయ్యస్వామి, దిలీప్‌కుమార్‌స్వామి, జ్యోషి మల్లికార్జున్ స్వామి, రికార్డు అసిస్టెంట్ వీరన్నర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొల్చారం గ్రామస్తుల చిరకాల స్వప్నం నెరవేరబోతుంది

**-నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి**

**కొల్చారం, జూలై 29 ప్రభాతవార్త:**

కొల్చారం గ్రామస్తుల చిరకాల స్వప్నం నెరవేరబోతుందని, మండల కేంద్రమైన కొల్చారం నుండి కొంగోడ్ వరకు బీటీ రోడ్డు మంజూరు అయ్యిందని, టెండర్ ప్రక్రియ సైతం పూర్తయిందని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. శనివారం గ్రామ సర్పంచి ఉమా రాజాగౌడ్‌తో పాటు ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ దేవన్నగారి శేఖర్, పీఏసీఎస్ చైర్మన్ నాగురి మనోహర్‌లు కొల్చారం, కొంగోడ్ రోడ్డు అద్వాన్నంగా ఉందని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి స్పందించి రోడ్డు టెండర్ ప్రక్రియ పూర్తయిందని, వర్షాలు తగ్గుముఖం పట్టగానే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయన్నారు. అలాగే కొల్చారం గ్రామానికి చెందిన రైతు సార దుర్గయ్య పోడు భూమి పట్టా సర్టిఫికెట్ ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. వెంటనే ఎమ్మెల్యే మదన్‌రెడ్డి స్పందిస్తూ పట్టా సర్టిపికెట్ మంజూరు చేయాలని డీఎఫ్‌వోకు ఆదేశాలు జారీ చేశారు. పొలాన్ని సాగు చేసుకొని పంట పండించుకోమని రైతు దుర్గయ్యకు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్ గుప్తా, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు, నర్సాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ అశోక్‌గౌడ్, సర్పంచి కరెంటు ఉమా రాజాగౌడ్, ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ దేవన్నగారి శేఖర్, పీఏసీఎస్ చైర్మన్ నాగురి మనోహర్, బీఆర్ఎస్ పార్టీ నేతలు దుర్గాప్రసాద్‌గౌడ్, కారోబార్ వడ్ల ప్రభాకర్, సంజీవరావు, చంటయ్య, పాండ్ర వెంకటేశం, షౌకత్, దొంకెన మల్లయ్య, పోతాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



కౌడిపల్లి మిని ట్యాంక్ బండ్ (పెద్ద చెరువు)లో గంగమ్మకు ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, మత్స్యకారుల సంఘం అధ్యక్షుల దృశ్యం

**కౌడిపల్లి, జూలై 29, ప్రభాతవార్త:** వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండల వ్యాప్తంగా ఉన్న చెరువులు నిండుకుండలా మారి అలుగులు పారుతున్నాయి. దీంతో కౌడిపల్లి మిని ట్యాంక్ బండ్(పెద్ద చెరువు)ని పరిశీలించడానికి ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి శనివారం ఆకస్మికంగా సందర్శించారు. మత్స్యకారులు, ముదిరాజు సంఘం అధ్యక్షుడు భుజిరంపేట మల్లేశ్, ప్రధాన కార్యదర్శి గొడిచర్ల పాండుతో కలిసి పెద్ద చెరువులో గంగమ్మ తల్లికి పూలు, పసుపు, కుంకుమలతో ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని కౌడిపల్లి, కొల్చారం చెరువులను సందర్శించి, గంగమ్మకు పూజలు చేసినట్లు ఆయన తెలిపారు. వానాకాలం సీజన్‌కు సంబంధించి సాగు నీటికి కొదవలేదని రైతులు సుఖ సంతోషలతో ఉం డాలని గంగమ్మ తల్లిని వెడుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు చంద్రం కృష్ణాగౌడ్, నర్సాపూర్ మున్సిపాల్ కౌన్సిలర్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్, వైస్ ఎంపిపి నవీన్‌గుప్తా, మహమ్మద్ నగర్ సొసైటీ వైస్ చైర్మన్ చిలుముల చిన్న చిన్నం రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నవీన్‌రావు, కౌడిపల్లి ముది రాజ్ సంఘం నాయకులు డాక్టర్ దుర్గేష్, ఇట్లబోయిన పెద్దకిష్టన్, ఇ.లక్ష్మన్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, రాకేష్ గౌడ్, నాగభూషణం, వరి గౌతం శేఖర్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ కొల్చారం గ్రామ అధ్యక్షులు గౌరిశంకర్, నాయకులు రాజుగౌడ్,

## రేపు జహీరాబాద్‌లో రైతు సదస్సు

**-హాజరు కానున్న కాంగ్రెస్ ప్రముఖులు**

**జహీరాబాద్, జూలై 29, ప్రభాతవార్త:** ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మూలంగా రైతులు పడుతున్న పాట్లను పరిష్కారానికి ఈ నెల 31వ తేదీన పట్టణ శివారులోని పస్తాపూర్ ఎస్‌వి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో రైతు సదస్సును నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు జరిగే ఈ సదస్సుకు ప్రతిపక్ష నాయకులు మల్లు, బట్టి విక్రమార్క, కిసాన్ సెల్ జాతీయ అధ్యక్షుడు సుక్పల్‌సింగ్ కైరా, ఉపాధ్యక్షుడు కొండదరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎంపిలు హాజరవుతున్నారన్నారు. సదస్సులో చెరుకు రైతుల బకాయి బిల్లులు, చక్కర కర్మాగారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం, కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించడం, ధరణితో కలిగే ఇబ్బందులను పరిష్కరించడం, పేదల పోడుభూములకు పట్టాల పంపిణి, ఎక్స్ పేరుతో పేదల భూములను ప్రభుత్వం గుంజుకోవడం, నిమ్జ్ బాధితులకు 2013 చట్టం ప్రకారం మార్కెట్ విలువ ప్రకారం 4 అంతలు నష్టపరిహారం అందించడం, భూమి కోల్పోయిన రైతులకు నిమ్జ్‌లో ఉద్యోగాలు ఇప్పించడం తదితర డిమాండ్‌లతో సదస్సును నిర్వహించనున్నట్లు వివరించారు. రైతు సదస్సుకు నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు, కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని నాయకులు సూచించారు. కార్యక్రమం అనంతరం భోజన వసతి ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

## పేదలకు వరం సిఎం సహాయనిధి

**ఎంపిపి, జడ్‌పిటిసి**

**మర్కుక్, జూలై 29 (ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంలా మారిందని ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి యెంబరి మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డిలు అన్నారు. మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన ఉప్పరి గణేష్‌కు సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.50వేల చెక్కును శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చేరి అధిక మొత్తంలో ఖర్చుచేసి ఆర్థికంగా ఇబ్బందులు పడేవారు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఉచితంగా హెల్మెట్ల పంపిణీ

**దుబ్బాక, జూలై 29, ప్రభాతవార్త:** దుబ్బాక పట్టణంలో పోలీస్ స్టేషన్‌లో పోలీస్ సిబ్బందికి కోమటిరెడ్డి రాజినికాంత్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రాజీనికాంత్‌రెడ్డి, సిఐ మున్నూరు కృష్ణ, సిఐ బత్తుల మహేందర్, ఎస్ఐలు రంగరాజ్‌లు కలసి శనివారం ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు రాజినికాంత్‌రెడ్డి మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై వెళ్లే ప్రయాణికులు చాల వరకు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలుకోల్పోయి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, రోడ్డు ప్రమాదాల నివరణలో భాగంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను అందించడం జరుగుతుందన్నారు. గత కొద్ది రోజులుగా మండలంలో అనేక మంది యువకులకు ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా హెల్మెట్లను పంపిణీ చేయ్యడం జరుగుతుందన్నారు.

దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలతో అనేక మంది యువకులు తమ విలువైన ప్రాణాలు కోల్పోతు న్నారన్నారు. ద్విచక్ర వాహనదారుడు తప్పక హెల్మెట్ ధరించాలని తెలిపారు. హెల్మెట్ ధరించడంతో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. కార్యక్రమం లో బిఆర్ఎస్ సినియర్ నాయకుడు రొట్టె రాజమౌళి పంతులు, రఘోత్తం పల్లి సర్పంచ్ రెడ్డి దేవి రెడ్డి, నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలిస్తున్న డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్

## పస్తాపూర్ బైపాస్‌లో రోడ్డు ప్రమాదం

**జహీరాబాద్, జూలై 29, ప్రభాతవార్త:** పట్టణ శివారులోని పస్తాపూర్ బైపాస్ రోడ్డులో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాలకు గురైన క్షతగాత్రులను డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ దగ్గరుండి ఆసుపత్రికి తరలించారు. బైపాస్‌రోడ్డులో వెళుతున్న ద్విచక్ర వాహనం, డీసిఎం ఢీకొనడంతో ప్రమాదానికిగురైన వ్యక్తులను చూసి అటు వెళుతున్న డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ వెంటనే 108కు సమాచారం అందించి గాయపడిన వ్యక్తికి సిపిఆర్ చికిత్సలు అందించారు. క్షతగాత్రులను జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించేలా శివకుమార్ తగు చర్యలు తీసుకుని మానవత్వాన్ని చాటుకున్నారు. గాయపడిన వ్యక్తి పరిస్థితి విషయమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటను డిసిఎంఎస్ చైర్మన్ స్పందించిన తీరుపై ప్రజలు అభినందిస్తున్నారు.

## మెటల్‌కుంట రోడ్డును పరిశీలించిన అందోలు ఎమ్మెల్యే

**జోగిపేట, జూలై 29,ప్రభాతవార్త:** అందోలు నియోజకవర్గంలోని పలు రోడ్లను శాసనసభ్యులు చంటి క్రాంతికిరన్ ఆర్అండిబి అధికారులతో కలిసి పరిశీలించారు. శనివారంనాడు వట్‌పల్లి మండలం మెటల్‌కుంట-అల్లాదుర్గం రోడ్డును ఆయన పరిశీలించారు. ఈ రోడ్డు పరిస్థితి మరీ అద్వాన్నంగా ఉండటంతో దీనికి మరమ్మతులు కాకుండా కొత్త రోడ్డు నిర్మాణానికి కొత్త ప్రతిపాదనలు తయారుచేసి వెంటనే టెండర్లు పిలవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన వెంబడి ఆర్అండ్‌బి ఎస్ఇ వసంతనాయక్‌తోపాట మిగతా అధికారులు ఉన్నారు.

## నూతన ఎస్ఐకి సన్మానం

**జగదేవ్‌పూర్, జూలై 29 (ప్రభాతవార్త):** మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ లో కొద్ది కాలంగా ఎస్ఐగా విధులు నిర్వహించిన కృష్ణమూర్తికి సిఐగా పదోన్నతి రావడంతో జగదేవ్‌పూర్ నూతన ఎస్ఐగా చంద్రమోహన్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శనివారం నూతన ఎస్ఐ చంద్రమోహన్‌ను, సిఐగా పదోన్నతి పొందిన కృష్ణమూర్తిని జగదేవ్‌పూర్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు, బిసి రత్న అవార్డు గ్రహీత రాగుల రాజు వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కారక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.



ఎస్ఐ, సిఐలను సన్మానిస్తున్న రాగుల రాజు

## ఆసరా పింఛన్లు వెంటనే అందజేయాలి : కౌన్సిలర్

**రామాయంపేట, జూలై 29, ప్రభాతవార్త:** ఆసరా పింఛన్లకోసం బాధితుల ఎదురుచూపులు చూస్తున్నారని, అయితే రాష్ట్ర ప్రభుత్వం ఎలక్షన్స్ ఉంటే తప్ప పెన్షన్లను ఇవ్వడం లేదని కౌన్సిలర్ అనిల్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ భర్త చనిపోయిన వితంతువులకు పింఛన్లు ఇవ్వడం అనేది నిరంతర ప్రక్రియ అని, బాధితురాలికి భర్త చనిపోయిన మరో నెలకు లేదా రెండు నెలలలోగా రావాల్సి ఉందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలక్షన్స్ ఉంటే తప్ప పెన్షన్లు రావడం లేదని, కేవలం ఎన్నికల సమయంలో మాత్రం ప్రజలకు మోసపూరితమైన హామీలు ఇస్తున్నారని, రెండు దఫాలుగా ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. ఈ ప్రభుత్వంపై ప్రజలు ఎంతో వ్యతిరేఖంతో ఉన్నారని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపడం ఖాయమని, పూర్తి మెజార్టీతో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. ఇప్పటికైన ప్రభుత్వం వెంటనే లబ్దిదారులకు ఆసరా పెన్షన్లు అందచేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## 125వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

**రామాయంపేట, జూలై 29, ప్రభాతవార్త:** రామాయంపేట పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారానికి 125 రోజులకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జేఏసి నాయకులు మాట్లాడుతూ ఇన్నిరోజులుగా దీక్షలు చేస్తున్నప్పటికి స్థానిక నాయకులు స్పందించకపోవడం బాధకరమన్నారు. ఇటువంటి నాయకులకు మేమెందుకు ఓట్లు వేసాం అని, ప్రజలు తిరగబడక ముందే డివిజన్‌పై స్పందించి వెంటనే డివిజన్ ఏర్పాటు అయ్యే విధంగా మీ కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని లేని పక్షంలో రామాయంపేట పట్టణ ప్రజల ఆగ్రహానికి గురి కాక తప్పదని వారన్నారు. అలాగే జరగబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు పడాలంటే రెవెన్యూ డివిజన్ కేంద్రంగా రామాయంపేట పట్టణాన్ని ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు పాల్గోన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**రామాయంపేట, జూలై 29, ప్రభాతవార్త:** రామాయంపేట మున్సిపాలిటి పరిధిలోని గోల్పర్థి గ్రామంలో రొయ్యల రాజవ్వ ఇటీవల మరణించగా ఆదివారం నాడు బిఆర్ఎస్ మున్సిపల్ పట్టణ శాఖ అధ్యక్షుడు గజవాడ నాగరాజు 5వేలు, స్థానిక కౌన్సిలర్ మల్యాల కవిత కిషన్ 3వేలు, సరాప్ శ్యామ్ రూ. 2 వేల మొత్తం 10 వేల రుపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పూర్తయిన రోడ్లు-ఆనందంలో ప్రయాణీకులు

**పుల్కల్, జూలై 29, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ రోడ్డు నుంచి ఆయా గ్రామాలను కలుపుతూ నిర్మించిన 3 కిలో మీటర్ల రోడ్డు నిర్మాణం పనులు పూర్తవడంతో ఆయా గ్రామాల ప్రజలు, ప్రయాణీకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా పరిషత్ రోడ్డు నుంచి విఠల్‌నాయకన తండా, ధౌర్యా నాయక్ తండాలకు 60 లక్షల రూపాయలతో నిర్మించిన రోడ్డు పనులు పూర్తయినాయి. ఆయా తండాల గుండా మండల కేంద్రానికి చేరుకునేందుకు రోడ్డు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌కు ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఆయా గ్రామాల నుంచి ప్రయాణం చేసే ప్రయాణీకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## జహీరాబాద్ నుంచి ఘాణగాపూర్‌కు ప్రత్యేక బస్సులు

**-జహీరాబాద్ డిపో మేనేజర్ రజని కృష్ణ**

**జహీరాబాద్, జూలై 29, ప్రభాతవార్త:** మహారాష్ట్రలోని ఘాణగాపూర్‌లోని శ్రీ దత్తాత్రేయ స్వామిని దర్శించుకునే భక్తులకు జహీరాబాద్ టిఎస్ ఆర్టీసి డిపో సువర్ణ అవకాశం కల్పించింది. ఈ నెల 31వ తారీఖున సాయంత్రం 6 గంటలకు ఎక్స్‌ప్రెస్ బస్సును నడుపుతున్నట్లు డిపో మేనేజర్ రజని కృష్ణ పేర్కొన్నారు. రాత్రి 9 గంటల వరకు బస్సు ఘాణగాపూర్ క్షేత్రానికి చేరుకుంటుందన్నారు. ఉదయం 8 గంటలకు ఘాణగాపూర్ నుంచి బయలు దేరి జహీరాబాద్‌కు ప్రయాణీకులను చేరవేస్తుందన్నారు. 210 రూపాయల చార్జీతో ప్రయాణీకులను ఘాణగాపూర్‌కు చేరుస్తామన్నారు. ఆగస్టు 1వ తారీఖున ఉదయం 9 గంటలకు ప్రత్యే డిలక్స్ బస్సును ఘాణగాపూర్‌కు నడపనున్నట్లు పేర్కొన్నారు. డీలక్స్ బస్సులో ప్రయాణానికి ముందస్తుగా టికెట్లను జహీరాబాద్ డిపోలో రిజర్వు చేసుకోవచ్చన్నారు. జహీరాబాద్ నుంచి ఘాణగాపూర్‌కు 250 రూపాయల చార్జీ ఉంటుందన్నారు. అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

**జోగిపేట, జూలై 29, ప్రభాతవార్త:** అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు శనివారం బిఆర్ఎస్‌లో చేరారు. రాయికోడ్ మండలం మహబత్‌పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జాజుల జైపాల్, చాకలి పాండు, సాలె శ్రీనివాస్, మేతరి రవి, కుమ్మరి సూధాకర్, బర్దిపూర్ మల్లేష్‌లకు పార్టీ కండువా కప్పి బిఆర్ఎస్‌లోక ఆహ్వానించారు.



బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

# ఘనంగా మోహర్రం ఉత్సవాలు



ఎల్గోయిలో ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**ఝరాసంగం, జూలై 29, ప్రభాతవార్త:**

తెలంగాణ సంస్కృతికి, సాంప్రదాయాలకు, మతసామరస్యాలకు ప్రతీకగా నిలిచే మోహరం(పీర్ల పండగ) ఉత్సవాలు మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఎల్గోయి గ్రామంలో నిర్వహించిన పీర్ల జాతరకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు హాజరై పీర్లకు ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండప్ప, ఆత్మ కమిటి చైర్మన్ పెంటరెడ్డి, సర్పంచ్ ఎం.ప్రకాశ్‌పాటిల్, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు విజేందర్‌రెడ్డి, నాయకులు ప్రభు పాటిల్ అజీజ్, సత్యం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**చౌటకూరు మండలంలో...**

**చౌటకూరు, జూలై 29, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో శనివారం మోహరం వేడుకలను శనివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలో ప్రతిష్టించిన పీర్లను, దూద్‌పీర్‌లను యువకులు నృత్యాలు చేస్తుండగా, చిన్నారులు కేరింతల మధ్య ఊరేగించారు. మోహరం వేడుకల్లో కులమతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలు పాల్గొని పీర్లను దర్శించుకున్నారు. గ్రామం నుంచి వలస వెళ్లిన ప్రజలు మోహరంను పురష్కరించుకుని గ్రామాలకు చేరుకుంటారని ఉత్సవ కమిటీ బాధ్యులు పేర్కొన్నారు. గ్రామంలో ప్రతిష్టించిన బి ఫాతిమా పీర్‌ను చూసేందుకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజల పెద్ద సంఖ్యలో చేరుకుని పీర్‌కు దట్టీకప్పి మొక్కులు చెల్లించుకున్నారు. పీర్ల ముందు మహిళలు బతుకమ్మ ఆడుతూ బి పాతిమా పేరుపై పాటలను ఆలపిస్తూ సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రంతో పాటు సింగూరు, పోచారం, ముద్ది మాణిక్యం, లక్ష్మీసాగర్, గుండ్లూర్ గ్రామాల్లో మోహరం ఉత్సవాలు కనుల పండుగవగా జరుపుకున్నారు.

**మనూర్ మండలంలో...**

**మనూర్, జూలై 29, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం మోహరం వేడుకలను పురస్కరించుకుని పీర్లను, దూత్‌పీర్లను ఊరేగించి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని మజీదులో, ప్రత్యేక స్థానాల్లో ఏర్పాటు చేసిన పీర్లను గ్రామస్థులు దర్శించుకుని మొక్కుబడిలో భాగంగా పీర్లకు దట్టీలు కప్పారు. చిన్నారులు, యువకులు పీర్ల ఊరేగింపులో పాల్గొని చేసిన నృత్యాలు, ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి. గ్రామాల్లో పండగ ప్రశాంతంగా జరుపుకున్నారు.

**పాపన్నపేట మండలంలో...**

**పాపన్నపేట, జూలై 29, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన పాపన్నపేటతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం ప్రజలు మోహరం ఉత్సవాలను ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. పాపన్నపేటలోని పాత చెరువు దగ్గర మోహరంను పురష్కరించుకుని పీర్ల జాతర నిర్వహించారు. మోహరం ఉత్సవాల్లో కులమతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని పీర్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

**కొల్చారం మండలంలో...**

**కొల్చారం, జూలై 29 ప్రభాతవార్త:**

మండల వ్యాప్తంగా పీర్ల మండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. కొల్చారంతోపాటు రంగంపేట గ్రామంలో మసీదుల వద్ద నూతన వస్త్రాలు, పూల దూదితో అలంకరించిన హసేన్, హుస్సేన్, ఆశన్న, ఊషన్న పీర్లను డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా తీసుకువచ్చి ఘనంగా నిర్వహించారు. హిందూ, ముస్లింల సాంస్కృతిక ఐక్యతకు చిహ్నంగా అసైదుల్లాఅంటూ పాటలు పాడుతూ, దూల ఆడుతూ మొహర్రం వేడుకలను జరుపుకున్నారు. మహిళలు మలిద, దర్టీ, ఒడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

**అందోలు మండలంలో...**

**జోగిపేట, జూలై 29, ప్రభాతవార్త:** మొహర్రం వేడుకలు అందోలులో ఘనంగా జురుపుకున్నారు. శనివారం అందోలు మండలంలోని అన్ని గ్రామాల్లో మొహర్రం వేడుకలను అట్టహాసనంగా నిర్వహించారు. ముఖ్యంగా డాకూరులో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లాలోనే ఇక్కడ మొహర్రం పండగను చాలా ఘనంగా నిర్వహిస్తారు. ప్రధానంగా డాకూరుకు చెందిన గ్రామస్తులు ఎక్కడ ఏ ప్రాంతంలో పనిచేసుకుని బ్రతకడానికి వెళ్లినా పండగకు తప్పనిసరిగా విచ్చేస్తారు. ఈ గ్రామంలో ఈ పండగనాడు బంధువులతో కోలాహలంగా సందడి నెలకొంటుంది. మొత్తానికి డాకూరులో మొహర్రం పండగకు ప్రత్యేకత ఉంది. వేలాదిమంది సమక్షంలో ఈ మొహర్రం పండగను డాకూరులో వైభవోపేతంగా నిర్వహించారు. అలాగే జోగిపేటలోనూ మొహర్రం వేడుకలు ఘనంగా చేపట్టారు. దూలదుంకటం, బతుకమ్మ ఆటలతో పీర్లను సందర్శించనడానికి వచ్చిన వారు చిందులువేశారు. ఈ సందర్భంగా భక్తులు పీర్లకు దట్టీలు, కుడుకలు సమర్పించారు. అలాగే పలువురర తమ మొక్కులు తీర్చుకున్నారు.

**జహీరాబాద్ మండలంలో...**

**జహీరాబాద్, జూలై 29, ప్రభాతవార్త:** మొహరం పండగను జహీరాబాద్‌తో పాటు నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని గ్రామాల్లో శనివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉత్సవాల్లో చివరి రోజైన శనివారం గ్రామాల్లో పగటి సవార్లు (గ్రామాల్లో పీర్ల ఊరేగింపు) నిర్వహించారు. మదిరి గ్రామంలో బిఆర్ఎస్ నేత వై. నరోత్తం పాల్గొని పీర్లను దర్శించుకుని దట్టీలు కప్పారు.



చౌటకూరులో పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం

పట్టణంలోని మాణిక్‌ప్రభు వీధి దర్గాలో బిఆర్ఎస్ నేత ఢిల్లీ వసంత్ బృంధం సభ్యులు డిక్కీ ఇంచార్జి జనార్ధన్, బిఆర్ఎస్ నాయకులు దత్తాత్రి ముదిరాజ్‌లతో కలిసి పీర్లకు దట్టీలు కప్పి మొక్కుబడులు చెల్లించుకున్నారు.

**నాగల్‌గిద్ద మండలంలో...**

**నాగల్‌గిద్ద, జూలై 29, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం మొహరం పండగను పురస్కరించుకుని పీర్లను ఊరేగించి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ముక్తాపూర్ గ్రామంలో బిబి ఫాతిమా, ఖాసిం, దౌల్‌మాలిక్ పీర్లను అందంగా ముస్తాబు చేయగా ప్రజలు పీరుకు దట్టీలు కప్పి మొక్కులు చెల్లించుకున్నారు. పీర్లకు పిండి వంటకాలు నైవేద్యంగా భక్తులు సమర్పించి దర్శించుకున్నారు. ఊరేగింపులో యువకులు చేసిన నృత్యాలు, ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి.

**భక్తులు షర్బత్ పంపిణీ...**

**చౌటకూరు, జైలై 29, ప్రభాతవార్త:** మండలంలోని శివపేట గ్రామంలో మొహరం పర్వమాన్ని పురస్కరించుకుని శనివారం పార్ల పండగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పీర్ల పండగను పురష్కరించుకుని అందంగా ముస్తాబు చేసిన పీర్లను గ్రామంలోని పురవీధుల గుండా డప్పు చప్పుళ్లు, యువత నృత్యాలు, చిన్నారుల కేరింత మధ్య ఊరేగింపు నిర్వహించారు. పీర్ల పండగను తిలకించేందుకు వచ్చిన ప్రజలకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు, గ్రామ ఉప సర్పంచ్ దశరథ్ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు షర్బత్ పంపిణి చేశారు.



మల్లంపేటలో పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం



కొల్చారంలో పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం



జోగిపేటలో పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం